ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం ၊ 9 అక్టోబర్ 2025 ၊ ■ 13 పేజీలు


5



## పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేపట్టాలి

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే




# స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్!

- ముహూర్తం ఉదయం 10:30
- 9న ఎన్నికల నోటిఫికేషన్
- జెడ్పీటీసీ, ఎంపీటీసీల నామినేషన్ల స్వీకరణ
- ఉత్కంఠ రేపుతున్న బీసీ రిజర్వేషన్..
- రేపటికి వాయిదా వేసిన హైకోర్టు
- నామినేషన్ల స్వీకరణపై స్టేకు నిరాకరణ
- యథావిధిగా సాగనున్న ఎన్నికల ప్రక్రియ
- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు
- కోర్టు తీర్పు కోసం ఎదురుచూపు
- నేటి నుంచి పల్లెల్లో ఎన్నికల కోలాహలం

వివరాలు 11లో

■ ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికలకు దాదాపు లైన్ క్లియర్ అయినట్లే. బీసీ రిజర్వేషన్ల అంశం విచారణ సందర్భంగా గురువారం నాడు విడుదలయ్యే ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలుపుదల చేస్తూ స్టే ఇవ్వాలన్న పిటిషనర్ వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో గురువారం యథావిధిగా నోటిఫికేషన్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేయనుంది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల ప్రక్రియపై చర్చించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని అన్ని జిల్లాల కలెక్టర్లు ఈసీకి తెలిపారు. నానినేషన్ల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూసుకోవాలని ఈసీ ఆదేశించారు.

### సందడే.. సందడి..!

స్థానిక ఎన్నికల సమరానికి రంగం సిద్ధమైంది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో వాదోపవాదాలు జరగగా, తుది తీర్పును గురువారం మధ్యాహ్నం 2.30గంటలకు ప్రకటించే అవకాశం ఉంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లతో ఇప్పటికే ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించింది. గురువారం షెడ్యూల్ ప్రకారం జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనుంది. రెండు విడతల్లో మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించనుంది. ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం ఏర్పాట్లు చేపట్టింది.



13




## విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

■ భోజనంలో మెనూ పాటించాలి ■ ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా ■ ఇద్దరు ఉపాధ్యాయులకు నోటీసులు జారీ

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను బుధవారం సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భజనం అంశాలను పరిశీలించి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో దోమల వల్ల వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహ పరిసరాల్లో నీరు నిలువకుండా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

## అలుగు విక్రయించేందుకు ప్రయత్నం

- రూ.5 లక్షలకు విక్రయించేందుకు బేరం..
- ముగ్గురు నిందితుల అరెస్టు.. ఇద్దరు పరారీ
- వన్యప్రాణులను వేడితే కఠిన చర్యలు
- ఇన్‌చార్జీ డీఎఫ్‌వో రేవంత్ చంద్ర వెల్లడి



13



## ఏటీసీలో శిక్షణతో.. బంగారు బాట

- టెక్నాలజీ సెంటర్లలో సాంకేతిక విద్య
- విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి
- ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా సిబ్బంది ఎన్నికల విధులను నిర్వర్తించాలి
- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

## మరో రెండు దగ్గు మందులు బంద్

■ రీలైఫ్, రెస్పిఫ్రెష్, టీఆర్‌పై నిషేధం ■ డ్రగ్ కంట్రోల్ అథారిటీ..

■ ఇప్పటికే కోల్డ్‌ఫ్ సిరప్ బ్యాన్ ■ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఆడే శ్రీలత



8

దగ్గు మందు తాగి చిన్నారులు మరణిస్తున్న విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. మరో రెండు దగ్గు మందులను నిషేధిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రీలైఫ్, రెస్పీ ఫ్రెషఆర్ అనే మందులను విక్రయించొద్దంటూ ఉత్తర్వుల్లో పేర్కొంది. రెండు దగ్గు మందుల్లోనూ కల్తీ జరిగినట్లు గుర్తించారు. దీంతో జిల్లా వైద్యాధికారులూ అప్రమత్తమయ్యారు.



# ఆ టికెట్ మాకొద్దు..!

**ఆదిలాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా పరిషత్ ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు జిల్లా పరిషత్ స్థానాలకు బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ పడే నేతలు కనిపించడం లేదు. జెడ్పీటీసీల పదవులకు ఆసక్తి చూపుతున్నప్పటికీ... జిల్లా పరిషత్ చైర్మన్ పదవి కోసం పోటీపడే నేతలు గులాబీ పార్టీలో అసలు కనిపించడం లేదు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్థానం ఆశించే నేతలు ఆయా జిల్లాల్లో ఉన్న జెడ్పీటీసీల స్థానాలకు పోటీ చేసే వారికి ఆర్థికంగా చేయూతను ఇవ్వాల్సిన పరిస్థితులు ఉన్నాయి. కనీసం ఒక్కో జెడ్పీటీసీకి అనధికారిక లెక్కల ప్రకారం 10 నుంచి 15 లక్షల మీద ఆర్థిక సహాయం అందించే పరిస్థితులు ఉంటాయని అంచనా వేస్తున్నారు. దీంతో జడ్పీ చైర్మన్ పదవి ఆశించే నేతలు కనీసం రెండు కోట్ల దాకా ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ఉంటాయని అంచనా. దీనికి తోడు ఒకవేళ గెలిచిన అభ్యర్థులను క్యాంపుకు తరలించడం... ఎన్నిక ప్రక్రియ పూర్తయ్యే దాకా వారికి సకల మర్యాదలు చేయడం ఖర్చు మళ్లీ అదనమే. దీంతో జడ్పీ చైర్ పర్సన్ పదవులను ఆ పార్టీ నేతలు ఎక్కువగా ఆశించడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఆదిలాబాద్ జిల్లాలో కాస్త మెరుగు..**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి ఆదిలాబాద్ నిర్మల్ మంచిర్యాల ఆసిఫాబాద్ జిల్లాల జడ్పీ చైర్ పర్సన్ పదవులు ఉన్నాయి. ఒక్కో జిల్లాలో 15 నుంచి 20 దాకా జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. గులాబీ పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తర్వాత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పార్టీ పరిస్థితి తీవ్రంగా దెబ్బతిన్నది. అసెంబ్లీ ఎన్నికల్లోనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు చోట్ల భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు మరో నాలుగు చోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలుపొందారు. భారత్ రాష్ట్ర సమితి పార్టీకి ఇద్దరు మాత్రమే ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో ఒకరు ఆదిలాబాద్ మరొకరు ఆసిఫాబాద్ జిల్లాలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గులాబీ పార్టీ నుంచి జడ్పీ చైర్మన్ పదవులు ఆశిస్తున్న వారి పేర్లు పెద్దగా తెరపైకి రావడం లేదు. అయితే ఆదిలాబాద్ జిల్లాలో మాత్రం కొంత మెరుగ్గా ఉన్నట్లు చెబుతున్నారు. ఆ జిల్లాలో పార్టీ పరిస్థితి కూడా ఆశాజనకంగానే ఉందన్న అభిప్రాయాలు ఉన్నాయి. రాజకీయ సమీకరణలు పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయాన్ని బట్టి మాజీ మంత్రి జోగు రామన్న సతీమణి గాని, ఆయన కోడలు గాని జడ్పీ చైర్ పర్సన్ పదవి కోసం పోటీపడే అవకాశాలు ఉన్నట్లు సంకేతాలు అందుతున్నాయి. ఆదిలాబాద్ జడ్పీ స్థానం జనరల్ మహిళకు కేటాయించడంతో మరో ఇద్దరు నేతలు కూడా జోగు రామన్నతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇక నిర్మల్ జిల్లాకు సంబంధించి బిసి జనరల్ కు కేటాయించడంతో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుభాష్‌రావు ఆ పదవిని బలంగా ఆశిస్తున్నారు. మంచిర్యాల జిల్లాలో బీసీ మహిళకు కేటాయించగా... ఆ జిల్లాలో పెద్దగా పోటీ లేనట్లుగా కనిపిస్తుంది. స్థానిక సంస్థల కోలాహలం మొదలైనప్పటి నుంచి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ప్రభుత్వ విప్‌బాల్క సుమన్ అసలు జిల్లా నేతలతో సమాలోచనలు జరపడం, సమావేశాలు పెట్టడం చేయలేదు. ఆసిఫాబాద్ జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఆ జిల్లాలో ఆసిఫాబాద్ నియోజకవర్గంలో పార్టీకి బలమైన పట్టు ఉంది. తాజాగా సిర్పూర్ నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే కోనప్ప తిరిగి గులాబీ పార్టీలోకి చేరారు. ఆ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ పదవి బీసీ జనరల్‌కు కేటాయించారు. తాజాగా అందిన సమాచారం మేరకు సిర్పూర్ నియోజకవర్గానికి చెందిన నేత ఒకరు బరిలో నిలిచేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రచారం మొదలైంది. జెడ్పిటిసి పదవులకు గులాబీ పార్టీ టికెట్ తో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నప్పటికీ... జడ్పీ చైర్మన్ పదవులను ఆశించే నేతలు ఆర్థికంగా ఆ స్థాయిలో ఖర్చు పెట్టి పరిస్థితి లేదన్న కారణంతో ఆసక్తి చూపడం లేదు.

# మీడియా సెంటర్ ప్రారంభం

- ఎన్నికల వార్తలపై నిఘా పెట్టాలని సూచనలు.
- మీడియా వాస్తలను ప్రచురించాలి
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

స్థానిక సంస్థల ఎన్నికలలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ, మీడియా మానిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ (ఎంసిఎంసి)ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం సాయంత్రం ప్రారంభించారు. జిల్లా కలెక్టరేట్‌లోని సమాచార శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన కలెక్టర్, అనంతరం అధికారులతో మాట్లాడుతూ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రతి వార్తపై నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా వచ్చే వార్తలు లేదా ప్రచారాలు ఏవైనా గమనించిన వెంటనే వాటి వివరాలను సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని, వాస్తవాధారిత వార్తల ప్రచారంతో ప్రజల్లో విశ్వాసం పెంపొందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం, అపోహలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వార్తలు ప్రచురించే ముందు వాస్తవాలను తెలుసుకొని ప్రచురించాలన్నారు. కార్యక్ర మంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీపీఆర్వో విష్ణువర్ధన్, డిపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నేత్రపర్వంగా శ్రీనివాసుడి రథోత్సవం

**ఖానాపూర్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో ఉత్తరవాహిణిగా ప్రవహించే గోదావరి తీరమున వెలసిన పురాతన ఏకశిల బ్రహ్మాండ నాయకుడు శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల భాగంగా బుధవారం ఉదయం శ్రీనివాసుని రథోత్సవం (జాతర) అంగరంగ వైభవంగా, నేత్రపర్వంగా కొనసాగింది. నాలుగు ముల జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులతో ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మార్మోగింది. స్వామివారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వేదపండితులు చక్రపాణి నర్సింహమూర్తి (యజ్ఞాచార్యులు), కోటపల్లి అనీశ్ (ప్రధాన అర్చకులు), కోటపల్లి నితీశ్ (ఆలయ అర్చకులు) ఆధ్వర్యంలో శేషహోమం, పూర్ణాహుతి, చక్రతీర్థం, బలిహారణం, అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారికి, స్వామివారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథంపై స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ఠించి, రథంపై బ్రహ్మాండ నాయకుడు ఏడుకొండల వెంకన్న కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. రథాన్ని వీధుల గుండా తాడులతో భక్తులు లాగుతూ గోవింద నామస్మరణతో ఆలయ వీధులు మార్మోగించేశారు. నేత్రపర్వంగా కొనసాగిన రథోత్సవాన్ని వీక్షించేందుకు భక్తులు బారులు తీరారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు రాథోడ్ రాంనాయక్, బక్కి కృష్ణ, గాజుల శ్రీనివా, మాజీ జడ్పీటీసీ ఆకుల రాజమణి వెంక గౌడ్, మాజీ ఎంపీటీసీ జంగిలి సరితా శంకర్, గాజుల గంగన్న, వెలుముల శ్యామ్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఎన్ఎంఎంఎస్ పరీక్ష ఫీజు 14లోగా చెల్లించాలి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ స్కీమ్ (ఎన్ఎంఎంఎస్) పరీక్ష 2025-26కు అర్హులైన విద్యార్థులు ఈ నెల 14వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఎం. ఉదయ్ బాబు తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్ష రాయడానికి అర్హులని పేర్కొన్నారు. వివరాలను http:///bse.telangana.gv.in వెబ్‌సైట్ నుంచి పొందవచ్చని సూచించారు. మరిన్ని వివరాల కోసం సంబంధిత కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## ఎన్నికలకు సిద్ధంకండి

### మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్





**మందమర్రి, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంగా బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి చెన్నూరు నియోజకవర్గం, ముఖ్యకార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో అభ్యర్థుల ఎంపికను ఆయా పరిధిలోని గ్రామాల వారిగా సమీక్షించి అభ్యర్థుల ఎంపిక చేయనున్నామని తెలియజేశారు. పార్టీ కోసం నిస్వార్థంగా పని చేసిన వారికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. రిజర్వేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే అభ్యర్థుల ఎంపికను ప్రారంభిస్తామన్నారు. గ్రామస్థాయిలో ఎలాంటి గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా అందరూ సమిష్టిగా పనిచేసి పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ నాయకుడు రాజా రమేష్, దామన్న, మాజీ జడ్పీటీసీ రవి, లలిత, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీపీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు : తాంసి ఎస్సై జీవన్ రెడ్డి



**తాంసి, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

ఎన్నికల కమిషన్ నిబంధనలను అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని తాంసి ఎస్ఐ జీవన్ రెడ్డి, తహసీల్దార్ లక్ష్మీ పేర్కొన్నారు. బుధవారం తాంసి ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల మండల నాయకులతో అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు తమ ప్రచారాన్ని నిర్వహించాలన్నారు. గ్రామాల్లో ఓటర్లను నగదు, మద్యం వంటి వాటికి మభ్య పెట్టెవిధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను వివరించారు. ఎన్నికలను శాంతి యుతంగా నిర్వహించేలా చూడాలని సూచించారు.





# నామినేషన్ల ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలి

## కలెక్టర్ల వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కౌమిదిని

**నిర్మల్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కౌమిదిని అన్నారు. బుధవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కౌమిదిని అన్ని జిల్లాల కలెక్టర్లతో మొదటి విడత జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ, ఎన్నికల నోటిఫికేషన్ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, అన్ని జిల్లాలో మొదటి విడత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు సంబంధించి రేపటి నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లో అన్ని వసతులను కల్పించాలని తెలిపారు. మొదటి విడతలో ఎన్నికలు నిర్వహించబోయే స్థానాలు, నామినేషన్ల స్వీకరణకు సంబంధించిన ఏర్పాట్లు, తదితర అంశాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. మొదటి విడతలో భాగంగా రేపటి ప్రారంభం కానున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు తగిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని అన్నారు. జిల్లాలో మొదటి విడతలో భాగంగా తొమ్మిది జెడ్పీటీసీ, 75 ఎంపీటీసీ స్థనాలకు సంబంధించి ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా రేపటి నుంచి 11వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు చెప్పారు. నామినేషన్లు స్వీకరించే ఆర్వో కార్యాలయాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి, వివిఎస్టీ బృందాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఆర్వో, ఏర్వోలకు ఇప్పటికే పలుమార్లు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. అనంతరం ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, రేపటి నుంచి ప్రారంభం కానున్న మొదటి విడత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. అన్ని నామినేషన్ స్వీకరణ ప్రక్రియను మొత్తం ఖచ్చితంగా వీడియో రికార్డింగ్ చేయాలన్నారు. మొదటి విడతలో భాగంగా రేపటి నుంచి 11వ తేదీ వరకు, ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించాలని చెప్పారు. 12 వ తేదీన నామినేషన్ల పరిశీలన, 15 వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, 23 తేదీన ఉదయం 7 గంటల నుంచి



సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్, వచ్చేనెల 11 వ తేదీన ఫలితాలు ఉంటాయని చెప్పారు. నామినేషన్ కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసి, అన్ని ఫారములు అందుబాటులో ఉంచాలని వివరించారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణకు వేరు వేరు గదులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి రోజు నామినేషన్ల వివరాల నివేదికలు తమకు అందజేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ ఉపేంద్రా రెడ్డి, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, డీపీఆర్వో విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

**లోకేశ్వరం, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు, గర్భంతో ఉన్న మహిళలు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూపర్వైజర్ దూసముడి లక్ష్మి అన్నారు. లోకేశ్వరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆమె సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించి గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు చేసేపరీక్షలు, టీకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గర్భిణీలు, బాలింతలు అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలంటే తప్పనిసరిగా పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ప్రతి బుధవారం నిర్వహించే మెడికల్ క్యాంపును గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మరియా అంగన్వాడీ టీచర్ చెందుతాయి, ఆశావర్కర్లు నంద, స్వప్న, గర్భవతులు, బాలింతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులను పరిష్కరించాలి

## అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య

**తాండూర్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

భూ భారతిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి భూ సమస్యలను పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య అన్నారు. తాండూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరతగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ జ్యోత్స్నను ఆదేశించారు. భూ భారతి కింద వచ్చిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి భూ సమస్యలను వివాదాలకు తావివ్వకుండా పరిష్కరించాలని సూచించారు. సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న



దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే పరిష్కరించాలని, అసైన్డ్ భూములకు పట్టాల కోసం వచ్చిన దరఖాస్తులలో అర్హత గల రైతుల జాబితా సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ జ్యోత్స్న, డిప్యూటీ తహశీల్దార్ కల్పన, ఆపరేటర్ మహేష్ పాల్గొన్నారు.

# 'హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం'

**ముథోల్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**



కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, 420 హామీలను విస్మరించిందని ముథోల్ నియోజవర్గ బిఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యులు డాక్టర్ పడకంటి రమాదేవి ఆరోపించారు. ముథోల్ మండలం లోనితరోడ గ్రామంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డ్‌ను విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలు పట్టించు కోవడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు పరచడంలో విఫలమైందని అన్నారు. స్థానిక ఎన్నికల్లో ఈ విషయాన్ని స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఇంటింటికి వెళ్లి అందరికి తెలియజేసేలా కార్యకర్తలు ముందుకెళ్లాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గంగాధర్,నాయకులు అశోక్, ఎస్ కే బాబు, గణపతి, భూమారెడ్డి పాల్గొన్నారు.



# ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

**మామడ, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన మామడ మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈనెల 09 నుంచి జరిగే జడ్పిటీసీ నామినేషన్ల ప్రక్రియ ఏర్పాట్లను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. అభ్యర్థి వెంట ముగ్గురు మాత్రమే లోపలికి పంపించాలన్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుశీల్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీఓ ఉపేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరసన తెలిపిన న్యాయవాదులు

**బోథ్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడికి వ్యతిరేకంగా బుధవారం బోథ్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వామన్ రావ్ దేశ్‌పాండే మాట్లాడుతూ న్యాయవ్యవస్థను అందరూ తప్పకుండా గౌరవించాలని న్యాయవ్యవస్థలో ఇలాంటి సంఘటనలకు ఆస్కారం లేదని తెలిపారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు పంద్రం శంకర్, ఆడెపు హరీష్, తదితరులు పాల్గొన్నారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై ఒక కేసు విషయంలో న్యాయవాది చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేశ్ అన్నారు. సీజెఐపై దాడిని ఖండిస్తూ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు.



# శిక్షణలో ప్రతి అంశంపై అవగాహన పొందాలి



## జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**కాగజ్‌నగర్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అధికారులకు అందిస్తున్న శిక్షణలో ప్రతి అంశంపై అవగాహన పొందాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ మండల కేంద్రంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఎలాంటి పొరపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎన్నికల నిబంధనలకు లోబడి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ, ఓటింగ్ ప్రక్రియ, విధులు, బాధ్యతలు, తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లాలో 2 విడతలలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు 2వ విడతలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. మొదటి విడతలో 8 జడ్పీటీసీ, 71 ఎంపీటీసీ స్థానాలకు, రెండవ విడతలో 7 జడ్పీటీసీ, 56 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

## డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ప్రవీణ్ నాయక్

**కాసిపేట, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)** వన్య ప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి బి.ప్రవీణ్ నాయక్ స్పష్టం చేశారు. బుధవారం జాతీయ వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా మంచిర్యాల జిల్లాలోని కాసిపేట మండలం ముత్యంపల్లి ఫారెస్ట్ సెక్షన్ పరిధిలోని మల్కెపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వన్య ప్రాణుల ఆవశ్యకతపై డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాతీయ వన్యప్రాణుల వారం అక్టోబర్ 2 నుండి 8 వరకు నిర్వహిస్తామని, ఈ సంవత్సరం వన్యప్రాణుల వారం ఇతివృత్తం 'మనిషి- వన్యప్రాణుల సహజీవనం'అని తెలిపారు. మానవులు, వన్యప్రాణుల మధ్య పరస్పర చర్యలను పరిష్క



రించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మానవులకి వన్యప్రాణులకు మధ్య పెరుగుతున్న సంఘర్షణ నుండి సహజీవనం వైపు దృష్టి మరలచేందుకు కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు ఈ దశ నుండే పర్యావరణంపై, వన్యప్రాణుల సంరక్షపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సహజంగానే వాటికి ఆహారం లభిస్తుందని, ప్రజలు వన్యప్రాణులకు ఎటువంటి ఆహారం అందించకూడదన్నారు. వన్యప్రాణులకు ఉపకారం చేయాలను కుంటే పండ్ల మొక్కలను పెంచి వదిలేస్తే ఆ పండ్లు తింటాయన్నారు. విద్యార్థులకు వన్యప్రాణుల ఆవశ్యకతకు సంబంధిం చిన వీడియోలను చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు హరి నాయక్, శంకర్ బీట్ ఆఫీసర్ శ్రీధర్ పాల్గొన్నారు.



## వన్యప్రాణుల రక్షణ బాధ్యత అందరిది

### డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నజీర్ ఖాన్

**సారంగాపూర్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)** వన్యప్రాణులను అడవిని కాపాడే బాధ్యత అందరిపై ఉందని డిప్యూటీ రెంజ్ ఆఫీసర్ నజీర్ ఖాన్ అన్నారు. వన్యప్రాణుల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని స్వర్ణ గ్రామంలోగల బాలికల ఆశ్రమ పాఠశాలలో వన్యప్రాణుల పాత్ర అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో వన్యపాలపాత్రను వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనుష, అటవీబీట్ ఆఫీసర్స్ వెన్నెల, సుజాత, సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిగా

## బాధ్యతలు స్వీకరించిన రమాదేవి



**మంచిర్యాల, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)** జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిగా రమాదేవి బుధవారం పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. రమాదేవి ప్రస్తుతం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులుగా పని చేస్తున్నారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్‌పై ఫిర్యాదు



**ఆసిఫాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)** ఇండోర్‌లో ఎమ్మెల్యే రాజాసింగ్ మొహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై బుధవారం ముస్లింల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే రాజాసింగ్ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు ఒక మతాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం, దేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టడం చాలా దారుణమని తెలిపారు. ఏ మతం కూడా ఇతర మతలను కించపరిచే విధంగా బోధించలేదన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ రహమాన్, మొయిన్, మిన్వర్ ఖాన్, శహబాజ్, శబాజ్‌హైదర్, వాలి, జుబెర్ పాల్గొన్నారు.

## విష్ణుమూర్తికి నివాళులు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)** ఇటీవల గుండెపోటుతో (బుద్ధ వాసి) మృతి చెందిన డీఎస్పీ విష్ణుమూర్తి ఆత్మకు శాంతి కలగాలని సెంట్రల్ కమిటీ, దీక్ష భూమి కమిటీ, జైభీం సేన కమిటీ, వర్షవాస్ కమిటీల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం డీఎస్పీ పి.విష్ణుమూర్తి చిత్రపటానికి పూలమాల నివాళులు అర్పించారు. త్రీశరణ పంచాశీల్, బుద్ధ వందన చేసి, రెండు నిముషాలు మౌనం పాటించారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ



**మందమర్రి, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)** పట్టణంలోని యాపల్ ప్రాంతంలో నివాసముండే నిరుపేద కుటుంబానికి ఆటో కార్మిక సేవా సమితి సభ్యులు అండగా నిలిచి బుధవారం నిత్యవసర సరుకులు అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. యాపల్ ప్రాంతానికి చెందిన మారేపల్లి నాగరాజుకు భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు. గత 7 నెలల క్రిందట నాగరాజు గుండెపోటుతో మరణించగా కూతుర్లు ఇద్దరు చిన్న వారే కావడంతో ఆ కుటుంబం జీవనోపాధి కోల్పోయింది. పట్టణానికి చెందిన బియ్యాల ప్రవీణ్ కుమార్-శ్రావణి దంపతుల కూతురి పుట్టిన రోజును పురస్కరించుకొని నిత్యవసర సరుకులు ఆటో కార్మిక సేవా సమితి ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక సేవ సమితి చైర్మన్ నేరెళ్ళ వెంకటేష్, వైస్ చైర్మన్ రాజు, డైరెక్టర్ శ్రీనివాస్, రవి, రవీందర్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

### కాసిపేటలో జడ్పీటీసీ, ఎంపీటీసీ

## నామినేషన్ ఏర్పాట్ల పరిశీలన

**కాసిపేట, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో నామినేషన్ ఏర్పాట్లు చెక్ స్లిప్ ప్రకారం జడ్పీటీసీ ఎన్నికల అధికారి పురుషోత్తం నాయక్, తహసీల్దార్ సునీల్ కుమార్, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీటీసీ ఆర్వోలు రాథోడ్ రమేష్, సాంబమూర్తి, ఎంపీవో శేఖ్ సఫ్దర్ అలీ, డీటీ అంజయ్య పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిడెండెంట్ అల్లూరి లక్ష్మయ్య, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీనారాయణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**చింతలమానేపల్లి, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)** చింతలమానేపల్లి మండలం బాబాపూర్ గ్రామంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ చేరికల కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు జరిగాయి.చేరిన వారిలో రాపెల్లి రామయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్, దర్నేని సత్తయ్య మాజీ సర్పంచ్, అరిగేలా రామ గౌడ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు, రౌతు రామయ్య మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, దాసరి రామయ్య కాపు సంఘం అధ్యక్షుడు,బాపూజీ మన్నెవార్ సంఘం అధ్యక్షుడు,వారితో పాటు 50 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక అయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఉద్యోగుల సమస్యల

## పరిష్కారానికి టీఎన్జీవో కృషి

**ఆదిలాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై టీఎన్జీవో అధ్యక్షునిగా సంద అశోక్ ఎన్నో పోరాటాలు చేసి ఉద్యోగులకు అండగా నిలిచారని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు వనజ రెడ్డి అన్నారు. ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ శాఖలో సూపరింటెండెంట్ గా పని చేసి ఇటీవల పదవీ విరమణ పొందిన టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అశోక్ ను ఆమె బుధవారం స్థానిక సంఘ భవనంలో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వనజ రెడ్డి మాట్లాడుతూ... సంద అశోక్ టీఎన్జీవో యూనియన్‌ను బలోపేతం కోసం కృషి చేశారన్నారు. సుదీర్ఘకాలం పాటు అధ్యక్షునిగా పని చేశారని గుర్తు చేశారు. అనంతరం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన వనజ రెడ్డిని టీఎన్జీవో యూనియన్ నాయకులు పుష్పగుచ్ఛం, మెమెంటో అందచేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు శివకుమార్, పాల్గొన్నారు.



## ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ



**మంచిర్యాల, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీల బాకీలను కార్డులరూపంలో ముద్రించి ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డుల పేరిట బీఆర్ఎస్ నాయకులు బుధవారం నుంచి పంపిణీ ప్రారంభించారు. బీఆర్ఎస్ పార్టి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని పెద్దంపేటలో ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ బాకీ కార్డు నిజమని, గ్యారంటీలు అబద్దమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ అన్నారు. ప్రజలందరు నిజం వైపు నిలబడి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచి ప్రజలను మోసం చేసిందన్నారు. రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్, పెద్దంపేట మాజీ ఎంపీటీసీ జాడి వెంకటేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

## మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

ఈ నెల 9వ తేదీ నుండి చేపట్టనున్న 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 9వ తేదీ నుండి చేపటనున్న నామినేషన్ల స్వీకరణ, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. మండల, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలను 2 విడతలలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 16 జెడ్ పి టి సి, 129 ఎం పి టి సి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ నెల 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటయే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, 13వ తేదీన అప్పీళ్ళ స్వీకరణ, 14వ తేదీన అప్పీళ్ళ పరిష్కరణ,



15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థిత్వం ఉపసంహరణ, 3 గంటల తరువాత పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, 23వ తేదీన పోలింగ్, నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారములు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రచార సంబంధించిన అనుమతులు నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సి.సి. కెమెరాలు, గోడ గడియారాలు, ఓటర్ల జాబితా నిర్వహణ సక్రమంగా ఉండాలని, నామినేషన్ల సమయంలో వీడియోగ్రఫీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించవలసిన అపిడవిట్లు, ధ్రువపత్రాలు, ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న పాఠశాల భవన పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థినికి సన్మానం

**జన్నారం, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు క్రమశిక్షణతో చదివితేనే ఉన్నత శిఖరాలలో నిలుస్తారని మండల కేంద్రంలో ఇంగ్లీష్ స్కూల్ ప్రిన్సిపల్ మధు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జయరాణి ఇ/మీ హై స్కూల్ నందు చదివిన సుల్వా అభినయ ఇటీవల వెలువడిన ఫలితాలలో ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా ఆ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థిని ఘనంగాత సన్మానించారు. సందర్భంగా ప్రిన్సిపల్ మధు మాట్లాడుతూ.. అభినయ జయరాణి పాఠశాలలో నర్సరీ నుండి పదవ తంగతి వరకు(2022- 2023)పూర్తిచేసి.. ఇప్పుడు మంచిర్యాలలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్ సాధించిన గర్వకారణమన్నారు. అభినయ ఎంబిబిఎస్ పూర్తి చేసి ఉన్నత చదువులు చదివి పేద ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## నూతన తహసీల్దార్‌ను సన్మానించిన బీఎస్పీ నేతలు

**నిర్మల్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ రూరల్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్‌ను బుధవారం కార్యాలయ ఉద్యోగులు వివిధ రాజకీయ పార్టీల నేతలు సన్మానం చేశారు. శాలువాతో సత్కరించి పూలబోకేను అందించారు. నిర్మల్ కలెక్టర్ కార్యాలయంలో సూపర్డెంట్‌గా విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్‌ను నిర్మల్ రూరల్ తహసీల్దార్‌గా బదిలీ కావడంతో ఆయన సన్మానం చేశారు.



# ‘బెస్ట్ అవైలబుల్ నిధులు విడుదల చేయాలి’

**ఆదిలాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

బెస్ట్ అవైటేబుల్ స్కూల్ పథకం కింద చదువుతున్న విద్యార్థుల చెల్లింపు ఫీజు పెండింగ్ బిల్లులు గత రెండు సంవత్సరాల నుండి రావడంలేదు. ప్రభుత్వం ఫీజులు చెల్లించలేని కారణంగా 150 అడ్మిషన్లు పొందిన కృష్ణవేణి విద్యాసంస్థ యాజమాన్యం తమ సంస్థను నడపడం కష్టంగా ఉందని వాపోతున్నారు. ఈ విషయం వారి తల్లిదండ్రులకు ఇటీవల సమావేశం ఏర్పాటు చేసి తెలపడంతో ఎస్సి సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కానీ ఇప్పటివరకు ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదు. విద్యాసంస్థ విద్యార్థుల అడ్మిషన్స్ ను ఏ సమయంలోనైనా రద్దు చేస్తామని చెప్పడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో బుధవారం ఎస్సి కార్యాలయం ఎదుట పిల్లలతో కలిసి తల్లిదండ్రులు నిరసన



వ్యక్తం చేశారు. అనంతరం ఎస్సి సంక్షేమ శాఖ అధికారిని సునీతను కలిసి వినతిపత్రం అందజేశారు. కావున విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గత 2 సం.రాల ఫీజులు చెల్లించాలని విద్యార్థుల తల్లి, దండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అటు విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకమైతుంది.

# పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేపట్టాలి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ కొరకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్ రావులతో కలిసి సి.సి.ఐ, మార్కెటింగ్, పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ, తూనికలు కొలతలు, విద్యుత్, అగ్నిమాపక శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో పత్తి కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్సరం 3 లక్షల 34 ఎకరాలలో పత్తి పంట సాగు జరుగుతుందని, 38 లక్షల క్వింటాళ్ల పత్తి పంట దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, కేంద్ర ప్రభుత్వం పత్తి పంటకు 8 వేల 110 రూపాయల మద్దతు ధరను ప్రకటించిందని తెలిపారు. రైతులు కిసాన్ కపాస్ యాప్ ద్వారా పత్తి పంటను విక్రయించుకునేందుకు స్లాట్ బుక్ చేసుకోవలసి ఉందని, వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి రైతుకు యాప్ వినియోగం, స్లాట్ బుకింగ్‌పై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో నవంబర్ మొదటి వారంలో పత్తి కొనుగోలు చేపట్టడం జరుగుతుందని, జిన్నింగ్ మిల్లులలో ఏమైనా మరమ్మత్తులు ఉన్నట్లయితే సమయంలోగా పూర్తి చేసుకుని కొనుగోలుకు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు నాణ్యమైన విద్యుత్ అందించాలని, జిన్నింగ్ మిల్లులలో ఎలాంటి అగ్ని ప్రమాదాలకు అవకాశం లేకుండా అగ్నిమాపక శాఖ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. తూనికలు కొలతల శాఖ అధికారులు జిన్నింగ్ మిల్లులలో ఎలక్ట్రానిక్ తూకాన్ని తనిఖీ చేయాలని, పత్తి నిల్వలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిన్నింగ్ మిల్లులలో రైతులకు అవసరమైన త్రాగునీరు, నీడ కల్పించాలని, జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లుల ద్వారా పత్తి కొనుగోలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారులకు విక్రయించకుండా సి.సి.ఐ. కేంద్రాలలో విక్రయించి కనీస మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ అధికారి అశ్వక్ అహ్మద్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, విద్యుత్ శాఖ ఎస్. ఈ. శేషరావు, జిల్లా రవాణా శాఖ అధికారి రామ్ చందర్, తదితరులు పాల్గొన్నారు.




## చోరీకి గురైన సెల్ ఫోన్లను అప్పగించిన పోలీసులు

**నిర్మల్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో చోరీకి గురైన సెల్ ఫోన్లతో పాటు పోగొట్టుకున్న సెల్ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకుని బుధవారం బాధితులకు అందజేశారు. ప్రభుత్వం ప్రత్యేక వెబ్సైట్ ద్వారా ఈ ఫోన్లను గుర్తించి మొత్తం 72 మందికి ఫోన్లను అందించినట్లు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. విలువైన ఫోన్లు చోరీకి గురైన పోయిన వెంటనే ఆన్‌లైన్‌లో దరఖాస్తుల సమర్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఉపేందర్ రెడ్డి ఐటీ కోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖానాపూర్ ఆసుపత్రి తనిఖీ చేసిన ఏఎస్ సీఐ బృందం



**ఖానాపూర్ అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయడానికి ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా బృందం డీన్ డాక్టర్ శుభోద్ కందముతో అన్నారు. బుధవారం ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వసతులను పరిశీలించి, అవసరతలు పరిశీలించి ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని ఆయన విలేకరులకు తెలియజేశారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు పై విధంగా వారు స్పందించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ వంశీ, డాక్టర్ స్వర్ణ రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం


**నిర్మల్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలో గురువారం విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్ డిఇ నాగరాజు తెలిపారు. గాజులపేట ఫీడర్లో 11 కేవీ వైర్ల మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# మామడలో బీజేపీకి ఎదురుదెబ్బ.. 50 మంది కాంగ్రెస్‌లో చేరిక

**మామడ, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

మామడ మండలం మొండిగుట్ట గ్రామానికి చెందిన 50 మంది బీజేపీ నాయకులు, ఇస్లావత్ బాలాజీ (రిషి కుమార్), బాధవత్ రమేష్, ఉప్పరి భీమేశ్ ల ఆధ్వర్యంలో బుధవారం డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాంగ్రెస్ పార్టీ మాత్రమే కాపాడుతుందని, ప్రజల అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం ఎల్లప్పుడూ ముందుంటుందని శ్రీహరి రావు అన్నారు. యువత ఈ ఆలోచనలకు ఆకర్షితులవ్వడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. పార్టీలో చేరిన నాయకులకు డీసీసీ అధ్యక్షులు కండువా కప్పి స్వాగతం పలికారు.





## ఏటీసీలో శిక్షణతో విద్యార్థుల
# భవిష్యత్తుకు బంగారు బాట

- అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో సాంకేతిక విద్య
- స్థానిక ఎన్నికలకు సిబ్బంది సిద్ధంగా ఉండాలి
- ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎన్నికల విధులను నిర్వర్తించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మందమర్రి, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)** ఏటీసీలో శిక్షణతో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట ఏర్పడుతుందని, ప్రభుత్వం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అధునాతన సాంకేతిక వృత్తి విద్యను అందిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక వృత్తి విద్య కోర్సుల ను సద్వినియోగం చేసుకొని అభ్యర్థులు స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఈ కేంద్రాలలో వృత్తి విద్య కోర్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 9వ తేదీ నుండి చేపట్టనున్న నామినేషన్ల స్వీకరణ, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. మండల, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలను 2 విడతలలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 16 జెడ్ పి టి సి, 129 ఎం పి టి సి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ నెల 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటయ్యే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, 13వ తేదీన అప్పీళ్ళ స్వీకరణ, 14వ తేదీన అప్పీళ్ళ పరిష్కరణ, 15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థిత్వం ఉపసంహరణ, 3 గంటల తరువాత పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, 23వ తేదీన పోలింగ్, నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారంలు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రచార సంబంధించిన అనుమతులు నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సి.సి. కెమెరాలు, గోడ గడియారాలు, ఓటర్ల జాబితా నిర్వహణ సక్రమంగా ఉండాలని, నామినేషన్ల సమయంలో వీడియోగ్రఫీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించవలసిన అఫిడవిట్లు, ధ్రువపత్రాలు, ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో జరగనున్న ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు కృషి చేయాలి




### పార్టీ శ్రేణులకు ఎంపీ నగేష్ పిలుపు

**ఇచ్చోడ, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ విజయ డంకా మోగించేలా పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని ఎంపీ గోడం నగేష్ పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. ఇందులో భాగంగానే బుధవారం బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడ, బోథ్, నేరేడిగొండ మండలాల్లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ నగేష్ మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రజలను మోసం చేస్తుందన్నారు. గత పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ ను, ప్రస్తుత కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని, అందుచేతనే బీజేపీ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలు ఎక్కువ శాతం బీజేపీ అభ్యర్థులు గెలిచేలా అందరూ కలిసి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్, నాయకులు తాటిపెల్లి రాజు, ప్రశాంత్ కదం, జి.వి.రమణ, గాదె శంకర్, చంద్రకాంత్, రమేష్, అమూల్, రవీందర్, ఆయా మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### దరఖాస్తుల ప్రక్రియ
## పారదర్శకంగా నిర్వహించాలి

**మంచిర్యాల, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లాలో 2025-27 సంవత్సరానికిగాను మద్యం దుకాణాల దరఖాస్తుల టెండర్ స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ రఘురామ్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీరోడ్డులో గల సన్‌సైన్ సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఏ-4 మద్యం దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 73 మద్యం దుకాణాలకు దరఖాస్తుల ప్రక్రియ ఊపందుకుం దన్నారు. బుధవారం 6 దరఖాస్తులు రాగా, ఇప్పటి వర కు మొత్తంగా 14 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలి పారు. మంచిర్యాల ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ నందగోపాల్, సీఐ గురువయ్య, బెల్లంపల్లి సీఐ ఇంద్ర ప్రసాద్, లక్సెట్టిపేట సీఐ సమ్మయ్య, చెన్నూర్ సీఐ హరి పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన సహస్ర



**మందమర్రి, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)** పట్టణంలోని పాలచెట్టు ప్రాంతానికి చెందిన పాలచెట్టు తాటికొండ రవికుమార్ ప్రవంతి దంపతుల కూతురు తాటికొండ సహస్ర ఎ కేటగిరీలో ఎంబీబీఎస్ ఉచిత సీట్ సాధించింది. సిద్దిపేట సురభి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ వైద్య కళాశాలలో సీటు దక్కించుకుంది. బుధవారం కాళోజీ నారాయణ రావు వైద్య విశ్వ విద్యాలయంలో నిర్వహించిన కౌన్సిలింగ్ లో నీట్ పరీక్షలో 4796 ర్యాంక్ సాధించి ఉచిత సీట్ సాధించింది. ఉచిత సీట్ సాధించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఉచిత ఎంబీబీఎస్ సీట్ సాధించిన సహస్ర తండ్రి ఆర్ఎంపీ వైద్యునిగా పట్టణంలో సేవలందిస్తుండగా కూతురు ఎంబీబీఎస్ సీట్ సాధించడంతో పట్టణంలోని పలువురు ఆర్ఎంపీలు సహస్రను అభినందించి ఉత్తమ వైద్యురాలిగా పేరు సంపాదించి ప్రజలకు వైద్య సేవలందించాలని వారు ఆకాంక్షించారు.

# మా పిల్లలను స్కూల్‌కు రానివ్వ లేరు

### బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన - పెండింగ్ బిల్లుల కోసం ఆందోళన

**ఆదిలాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)** బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం పేరిట తమ పిల్లలను ఎటు కాకుండా చదువుకు దూరం చేస్తున్నారని బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తమ పిల్లలను స్కూలుకు రానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 2 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజులు చెల్లించాలని తమ పిల్లలతో కలిసి తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. మావల మండలంలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్ కృష్ణవేణి రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు, తమ కుటుంబ సభ్యులతో స్థానిక ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు పేరెంట్స్ బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం ద్వారా 150 విద్యార్థులు అడ్మిషన్ పొందిన కృష్ణవేణి రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల ఫీజులు 2022 2023- విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వం నుండి ఫీజులు చెల్లించలేని పాఠశాల యాజమాన్యం తమ విద్యార్థులను స్కూలుకు రానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 2



సంవత్సరాల నుండి పెండింగ్ ఫీజులు రాకపోవడంతో విద్యాసంస్థను నడపడం కష్టంగా ఉందనీ, కాబట్టి ఏ సమయము లోనైన అడ్మిషన్లు రద్దు చేస్తామని స్కూల్ యాజమాన్యం బెదిరించడంతో విద్యా సంవత్సరం అర్ధాంతరంగా ముగిస్తే తమ పిల్లల భవిష్యత్తు ఏంటని ప్రశ్నిస్తున్నారు. కావున ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఫీజులను విడుదల చేసి, తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తాం

### మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్

**మంచిర్యాల, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)** స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తామని మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయాన్ని సందర్శించారు. ఎంపీడీవో శ్రీనివాస్‌తో కలిసి ఎన్నికల విషయమై చర్చించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు సూచించారు. హాజీపూర్ పోలీసు స్టేషన్‌ను సందర్శించి స్థానిక ఎన్నికల నియామవళి అమలు, శాంతియుత పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు తీసుకునే చర్యల గురించి స్థానిక పోలీసులకు సూచించారు. ఏసీపీ ప్రకాశ్, రూరల్ సీఐ ఆకుల అశోక్, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు దేశ్‌పాండే, ఎస్ఐ స్వరూప్‌రాజ్ ఉన్నారు.

# నామినేషన్ల ప్రక్రియ నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

## మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**కన్నెపల్లి, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 9వ తేదీ నుండి చేపట్టనున్న 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 9వ తేదీ నుండి చేపట్టనున్న నామినేషన్ల స్వీకరణ, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. మండల, జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలను 2 విడతలలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 16 జెడ్ పి టి సి, 129 ఎం పి టి సి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ నెల 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటయ్యే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, 13వ తేదీన అప్పీళ్ళ స్వీకరణ, 14వ తేదీన అప్పీళ్ళ పరిష్కరణ, 15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు



అభ్యర్థిత్వం ఉపసంహరణ, 3 గంటల తర్వాత పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, 23వ తేదీన పోలింగ్, నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారములు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రచార సంబంధించిన అనుమతులు నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సి.సి. కెమెరాలు, గోడ గడియారాలు, ఓటర్ల జాబితా నిర్వహణ సక్రమంగా ఉండాలని, నామినేషన్ల సమయంలో వీడియోగ్రఫీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించవలసిన అపిడవిట్లు, ధ్రువపత్రాలు, ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో జరగనున్న ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, మండల తహసిల్దార్ రామచందర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## గ్రామాల్లో గులాబి

# జెండా ఎగురవేస్తాం

## మాజీ మంత్రి జోగు రామన్న

**బజార్‌హత్నూర్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని మాజీ మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. బజార్‌హత్నూర్ మండలంలోని కాండ్లి గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాదవ్ సుభాష్ నాయక్, జాదవ్ వైష్ణవి నేతృత్వంలో సుమారు 100 మంది బోథ్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సమక్షంలో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన జాదవ్ సుభాష్ నాయక్ మాట్లాడుతూ ప్రతీ గ్రామం అభివృద్ధి చెందాలంటే కేవలం అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని పార్టీలో చేరమన్నారు. అనంతరం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ప్రతీ సీటు గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఏ పల్లెకు వెళ్లిన సారె కావాలి, మళ్ళీ కారే రావాలి అంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పనిచేసే ప్రతి నాయకునికి అవకాశం కల్పిస్తాం

**ఖానాపూర్ అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ మోసాలపై ప్రజల్లో చర్చించాలని ఖానాపూర్ టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్ అన్నారు. బుధవారం దస్తురాబాద్ మండల కేంద్రంలో పార్టీ కార్య కర్తలు ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. 6 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామని ప్రజలను మోసం చేసిందని రైతులకు రుణ మాఫీ కాలేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ప్రజా బలం ఉన్న ప్రతి ఒక్కరికి స్థానిక సంస్థల్లో అవకాశం కల్పిస్తామని భరోసా కల్పించారు.



# దాడిని ఖండిస్తూ కుల సంఘాల నిరసన



**ఆదిలాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూష ణ్ రామకృష్ణ గావాయ్‌పై దాడికి ప్రయత్నించడం రాజ్యాంగంపై దాడి చేయడమే అని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు అన్నారు. దాడి ఘటనను ఖండిస్తూ స్థానిక అంబేద్కర్ చౌక్ లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంఘాలు బుధవారం భారీ నిరసన చేపట్టారు. ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నల్ల బ్యాడ్జి లు ధరించి నినాదాలతో హెూరెత్తించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రజ్ఞా కుమార్, మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ... దాడికి యత్నించిన లాయర్ కిషోర్‌కు ఉరిశిక్ష వెయ్యాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నేతలు మేకల మల్లన్న, దయానంద్, యూనుస్ అల్బానీ, నసిర్ హమ్మద్, వాగ్మారే కాంతారావు, భీం రావ్ వాగ్మారే, సత్యవన్ చిక్టే తదితరులు పాల్గొన్నారు.



# అటవీ అధికారుల దాడులు

## అక్రమ టేకు కలప స్వాధీనం..

**ఆదిలాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలోని పలు గ్రామాల్లో అటవీ శాఖ అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం సిరికొండ మండల కేంద్రంలో ఉట్నూర్ ఎఫ్.డి.ఓ రేవంత్ చంద్ర సమాచారం మేరకు ఫారెస్టు అధికారులు, సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో ఓ చోట టేకు కల్ప చెక్కలు లభించడంతో వాటిని స్వాధీనం చేసుకొని, కల్పను నిల్వఉంచిన సంబంధిత వ్యక్తులపై విచారణ చేపడుతున్నారు. దాడిలో ఎఫ్.ఎస్.ఓ చంద్రా రెడ్డి, సత్తయ్యా ఎఫ్.బి.ఓ సంతోష్, భీమ్‌జీ, హీరాలాల్, రమేష్ నిరంజన్ పాల్గొన్నారు.

# బాక్సింగ్ పోటీల్లో జిల్లా పేరు నిలబెట్టాలి



**నిర్మల్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
జోనల్ స్థాయిలో జరిగే బాక్సింగ్ క్రీడా పోటీల్లో జిల్లా పేరును నిలబెట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న అన్నారు. ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో అండర్-17 బాక్సింగ్ పోటీల క్రీడాకారులను బుధవారం కలిసి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీజేఐపై దాడిని ఖండిస్తూ నిరసన

**మంచిర్యాల, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడిని ఖండిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాలలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఆయా సంఘాల నాయకులు మా ట్లాడుతూ.. దాడికి పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్యను అందించాలి






**నిర్మల్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్యను అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు, నాణ్యమైన వసతులు కల్పించాలన్నారు. మండలాల వారిగా ప్రభుత్వ కళాశాలలు, విద్యార్థులు, అధ్యాపకుల సంఖ్య, తదితర అంశాలను సమీక్షించారు. ప్రతీ రోజు కళాశాలలకు విద్యార్థులు, అధ్యాపకులు వంద శాతం హాజరయ్యేలా చూడాలన్నారు. తరగతులకు హాజరు కాని విద్యార్థులను గుర్తించి, విద్యార్థులు ఎవరూ కాలేజీ మానేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులందరికీ తప్పకుండా ప్రాక్టికల్స్ నిర్వహించాలన్నారు. సమావేశంలో ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

# 'స్థానిక' ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి

**బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

**దహెగాం, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేసి బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం మొట్లగూడ, రావులపల్లి, రాంపూర్, దిగడ, ఖర్జీ, గిరివెల్లి, గెర్రె, ఒడ్డుగూడ గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీల నుంచి 200 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరగా, ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్లుగా సిర్పూర్ నియోజకవర్గాన్ని పాలించిన పాలకులు కొబ్బరి కాయలు కొట్టి పారిపోయారని, అభివృద్ధి చేస్తున్నట్లు నమ్మబలికారన్నారు. తాము గత పాలకుల మాదిరిగా మాటలు చెప్పి మోసం చేసే రకం కాదని, సిర్పూర్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. రానున్న రోజుల్లో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, సీఎం కేసీఆర్ మళ్లీ సీఎం అయితేనే పల్లెలు బాగు పడుతాయని తెలిపారు. కేసీఆర్ సహకారంతో గిరిజనులకు మెరుగైన విద్య, వైద్యం అందిస్తామని, రహదారుల సౌకర్యానికి ప్రాధాన్యమిస్తామన్నారు.





## మరో రెండు
# దగ్గు మందుల బ్యాన్

**రీలైఫ్, రెస్పిఫ్రెష్ - టీఆర్పై నిషేధం**
**టీజీ స్టేట్ డ్రగ్ కంట్రోల్ అథారిటీ ఆదేశాలు**
**ఇప్పటికే కోల్డ్ ఫ్ సిరప్ బ్యాన్ చేసిన**
**ప్రభుత్వ వైద్యుల సూచనలతోనే సిరప్లు**
**వాడాలంటున్న అధికారులు**

**ఆదిలాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
చిన్నారుల ప్రాణాలకు ప్రమాదకరంగా మారిన దగ్గు మందులపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించిందని జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఆడే శ్రీలత తెలిపారు. రిలీఫ్, రెస్పి ఫ్రెష్-టీఆర్ సిరప్లను వాడొద్దని తమకు ఉత్తర్వులు వచ్చాయన్నారు. దగ్గు మందు తాగడంతో ఇటీవల మధ్యప్రదేశ్‌లో 11 మంది చిన్నారులు మృతి చెందరన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని మెడికల్ షాపుదారులు ఈ మందులను అమ్మొద్దని సూచించారు.


## సోమగూడెం పాఠశాలను
# తనిఖీ చేసిన డీఈవో



**కాసిపేట, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని సోమగూడెం ఎంపీపీఎస్ భరత్ కాలనీ పాఠశాలను బుధవారం మంచిర్యాల జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాలను పరిశీలించారు. నూతనంగా ప్రవేశ పెట్టిన ఇంగ్లీష్ మీడియం పాఠశాల కావడంతో ఉపాధ్యాయురాలు రమ్యకృష్ణను పాఠశాల సదుపాయాలు, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. బాగా చదవి ఉన్నతంగా ఎదుగాలన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలను
# ప్రజల్లో ఎండగడతాం

**ముథోల్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతులను, ప్రజలను మోసం చేసిన తీరుపై ప్రజల్లో ఎండగడతామని మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ అన్నారు. బుధవారం కుంటల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి బాకీ కార్డులను పంపిణీ చేశారు. పెన్షన్లు పెరగలేదని రుణమాఫీ కాలేదని ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం లేదని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ దత్తు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఖానాపూర్‌లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవ సంచలన్

**ఖానాపూర్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవ సంచలన్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖానాపూర్ పట్టణంలో ఈ ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఖానాపూర్ పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ కళాశాల ఆవరణలో జెండా ఆవిష్కరణ జరిపారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# బస్సును ఢీకొన్న లారీ

**8 మందికి గాయాలు - ఇద్దరి పరిస్థితి విషమం**

**ఆదిలాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ గ్రామీణ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 44 పై భీంసరి బ్రిడ్జి వద్ద బుధవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి నాగ్‌పూర్‌కు వెళ్తున్న వర్మ ప్రైవేట్ ట్రావెల్ బస్సును వెనక నుంచి లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులకు 108 సిబ్బంది ప్రథమ చికిత్స చేసి రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

## ఆర్వో కార్యాలయాన్ని తనిఖీ చేసిన
# నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం రాత్రి పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలోని ఆర్వో కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇక్కడ ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, తొలివిడత జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణలో భాగంగా, రేపటి నుంచి నామినేషన్ పత్రాలు స్వీకరిస్తున్నామని అన్నారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవహరించాలని సూచించారు. ఈ నెల 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటయే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, 13వ తేదీన అప్పీళ్ళ స్వీకరణ, 14వ తేదీన అప్పీళ్ళ పరిష్కరణ, 15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థిత్వం ఉపసంహరణ, 3 గంటల తరువాత పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, 23వ తేదీన పోలింగ్, నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారములు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రచార సంబంధించిన అనుమతులు నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, ఎంపీడీఓ గజానన్ పాల్గొన్నారు.

## చిన్నారులకు వ్యాధి
# నిరోధక టీకాలు తప్పనిసరి



**భీంపూర్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల వైద్య అధికారి డా. నిఖిల్ రాజ్ సూచించారు. బుధవారం గ్రామ ఆరోగ్య పోషకాహార దినోత్సవం పురస్కరించుకుని ఆయన ఆధ్వర్యంలో భీంపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలను అందజేశారు. రోజువారి భోజనంలో పౌష్టికాహారం సరిగా అందజేయాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు.

# ప్రసవాల సంఖ్య పెంచాలి : జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్

**తలమడుగు, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవాల సంఖ్య పెంచడానికి వైద్యాధికారులు అధికారులు కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్ అన్నారు. తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో గల పీహెచ్‌సీ పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. గర్భిణుల నమోదు ఎన్సీఓ స్కానింగ్, అన్ని రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు పెంచాలని, 100 శాతం ఎన్సీఓ స్కానింగ్ సమయానికి డేటా అప్డేట్ చేయాలని సూచించారు. తొలి దశలో గర్భిణుల నమోదు మెరుగుపరచాలని, మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాలు, కుటుంబ నియంత్రణ, వృద్ధులు, ఎన్సీఓ సేవలు, స్వచ్ఛత, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో సక్రమంగా అమలు పరచాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట మండల అధికారులు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.



# జస్టిస్ గావాయ్‌పై గర్హనీయం

**ఆదిలాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
సుప్రీం కోర్ట్ చీఫ్ జడ్జిపై గావాయ్‌పై రాకేష్ కుమార్ అనే లాయర్ దాడి చేయడం గర్హనీయమని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ ఇవాళ అన్నారు. ఈ దాడి చేయడం దేశవ్యాప్తంగా ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. ఇటువంటి చర్యలు భవిష్యత్తులో జరగకుండా కట్టుదిట్టం చేయాలన్నారు. ప్రజాస్వామ్యవాదులు ఈ దాడిని ఖండించాలని పిలుపునిచ్చారు.

## 'సలార్' కోసం రోజుకు 60 పుషప్స్..



తన అద్భుతమైన నటనతో, గంభీరమైన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకుల మదిలో మళ్లీ స్థానం సంపాదించుకున్న నటి శ్రీయా రెడ్డి. 'సలార్', 'OG' సినిమాలతో బ్లాక్‌బస్టర్ రీ ఎంట్రీ ఇచ్చారు. ఈ సినిమాల్లో ఆమె పోషించిన పాత్రలు బలమైనవే కాదు, ఆమె నటన కూడా మంచి పేరు గుర్తింపును తెచ్చాయి. ఆమె పాత్ర శక్తివంతంగా ఉండటంతో ప్రేక్షకులు బాగా కనెక్ట్ అయ్యారు. శ్రీయా రెడ్డి నైజంగా ఒక ఫిట్ యాక్ట్రెస్. ఆమె శరీర ఆకృతి, స్టామినా, స్క్రీన్‌పై కనిపించే ఎనర్జీ చూస్తే ఆ విషయం స్పష్టమవుతుంది. ఇటీవల జరిగిన OG ప్రమోషన్ ఈవెంట్‌లో పవన్ కళ్యాణ్ సైతం ఆమె ఫిట్‌నెస్‌పై ప్రశంసలు కురిపించారు. తాజాగా శ్రీయా ఓ ఇంటర్వ్యూలో 'సలార్' షూటింగ్ అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. "ప్రతి సీన్‌కు ముందు 50 నుంచి 60 పుష్‌అప్స్ చేస్తూ నా శరీరాన్ని రెడీ చేసుకునేదాన్ని." అని చెప్పారు. "అది నాకు ఓ చిన్న రొటీన్‌లా మారిపోయింది. కారవాన్‌లో, కాస్ట్యూమ్‌లోనే తక్కువ సమయంలో చేసే వ్యాయామం ఇది. ఇలా చేస్తే నాకు శక్తి వచ్చినట్లు, ఆ పాత్రలో బలంగా కనిపిస్తున్నానన్న భావన కలిగేది." అని అన్నారు. శ్రీయా చెప్పిన మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే "ఖంసార్‌లో నేను చాలా మంది మగవారి మధ్య నిలబడాల్సి వచ్చింది. అలాంటి సందర్భాల్లో నేనొక శక్తివంతమైన వ్యక్తిగా కనిపించాలంటే, ముందు నా లోపలే ఆ బలాన్ని అనుభవించాలి" అన్నారు. అంటే, ఆమె పాత్రలో కనిపించే ఆత్మవిశ్వాసం కోసం మానసికంగా దృఢంగా ఉండాలి. ప్రస్తుతం శ్రీయా రెడ్డి, 'సలార్ పార్ట్ 2' చిత్రంలో కూడా కనిపించనున్నారు. ఆమె పాత్రకు సినిమాలో కీలకమైన కొనసాగింపు ఉండబోతుందని సమాచారం. మొత్తానికి, శ్రీయా రెడ్డి కేవలం నటనతోనే కాదు, ఆమె డెడికేషన్, ఫిట్‌నెస్ తో కూడా ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు పొందారు.



## కార్తి, కృతి శెట్టి కాంబోలో 'వా వాతియార్'

కార్తి హీరోగా నటించి చాలా కాలంగా వాయిదా పడిన చిత్రం 'వా వాతియార్' ఇప్పుడు మళ్లీ హడావుడి చేస్తోంది. ఫ్యాన్స్ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. సినిమా 2025 డిసెంబర్ 5న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఇది తెలుగులో బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ 2' సినిమాతో పోటీకి సిద్ధమవుతోంది. ఈ రెండు సినిమాల పోటీపై ఇప్పటికే అభిమానుల్లో ఆసక్తి మొదలైంది. ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్న నలన్ కుమరసామి, 'సూదు కవ్వుమ్' వంటి హిట్ సినిమాతో పేరుగాంచారు. ఆయన దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం యాక్షన్, కామెడీ మిక్స్ తో వినోదాన్ని అందించబోతోందని మేకర్స్ చెబుతున్నారు. కార్తి ఇందులో ఒక ఫన్నీ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నారు. ఆయన స్టైల్, టైమింగ్ కామెడీ ఈ సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందన్న మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాలో కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇటీవల టాలీవుడ్‌లో పాపులర్ అయిన కృతి, కార్తితో కలిసి చేసే ఈ కాంబినేషన్‌పై అభిమానుల్లో మంచి ఆసక్తి ఉంది. సినిమాలో సత్యరాజ్, రాజ్‌కిరణ్, ఆనంద్‌రాజ్, శిల్పా మంజునాథ్, కారుణాకరణ్, జి.ఎం.సుందర్, రమేష్ తిలక్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ భారీ తారాగణంతో సినిమా తెరకెక్కడం విశేషం. ఈ సినిమాకి మ్యూజిక్ సంతోష్ నారాయణన్ అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మొదటి పాటకు మంచి స్పందన వచ్చింది. సినిమాకు కొత్త సౌండింగ్ వినిపిస్తోంది. ఈ సినిమాను K.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. ఆయనకు చెందిన స్టూడియో గ్రీన్ బ్యానర్‌పై ఈ చిత్రం రూపొందుతోంది. 'వా వాతియార్' సినిమా అందులో కార్తి నటన, ఫన్ అండ్ యాక్షన్ మిక్స్, స్ట్రాంగ్ కాస్టింగ్, క్యాచీ మ్యూజిక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశం ఉంది. డిసెంబర్ 5న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుండటంతో, తెలుగు-తమిళ బాక్సాఫీస్ వేదికగా ఓ మాస్ ఎంటర్టైన్మెంట్ పోటీ నెలకొననుంది!

## విజయ్ 'జన నాయకన్' రిలీజ్ డౌటే..



తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ ఇటీవలే సినిమాలకు గుడ్‌బై చెబుతున్నట్లు ప్రకటించి, తన చివరి సినిమా 'జన నాయకన్' షూటింగ్‌ను పూర్తి చేశారు. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. మేకర్స్ ఇప్పటికే జనవరి 9, 2026న సినిమాను విడుదల చేస్తామంటూ అధికారికంగా ప్రకటించారు. కానీ ఇప్పుడు ఆ విడుదలపై అనేక అనుమానాలు మొదలయ్యాయి. తన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగం (TVK) నిర్వహించిన సభలో జరిగిన స్టాంపీడ్ ఘటన వల్ల విజయ్ పూర్తిగా దిగులుకు గురయ్యారు. ఈ ఘటనలో కొన్ని అమూల్యమైన ప్రాణాలు పోవడం, ఆ తర్వాత ఆయనపై తీవ్ర విమర్శలు రావడం వల్ల విజయ్ మానసికంగా కాస్త దెబ్బ తిన్నట్టు తెలుస్తోంది. దీనికి తోడు తమిళనాడు ప్రభుత్వంతో ఆయనకు తలెత్తిన వివాదం సమస్యను మరింత పెంచింది. ఈ పరిస్థితుల్లో విజయ్ తన సినిమాపై(Vijay's Jana Nayagan) దృష్టి పెట్టలేకపోతున్నారు. తాను ప్రమోషన్స్ చేపడితే, ప్రజల కోపానికి గురయ్యే అవకాశం కూడా ఉంది. "జన నాయకన్"ని ప్రమోట్ చేస్తూ కనిపిస్తే, ప్రజల బాధలను పట్టించుకోకుండా సినిమా కోసం పరితపిస్తున్నాడనే విమర్శలు రావచ్చు. KVN ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు సంబంధించి ప్రమోషన్లు మొదలు పెట్టాలనే ప్లాన్ ఉన్నా, ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో వాటిని తాత్కాలికంగా నిలిపివేశారు. విజయ్ రాజకీయంగా ఎలా ముందుకెళ్తారు, ప్రజల్లో ఫీలింగ్ ఏంటన్న దానిపై ఆధారపడి సినిమా ప్రచార కార్యక్రమాలు ఉంటాయని తెలుస్తోంది. ఈ సినిమా విజయ్ రాజకీయ జీవితంలో కీలక మలుపు కావచ్చు. అంతేకాదు, ఈ సినిమా కథ కూడా విజయ్ రాజకీయ ఆలోచనలకు దగ్గరగా ఉండే అవకాశం ఉందని సమాచారం. అందుకే విజయ్ కోసం ఈ సినిమా విజయం చాలా అవసరం. మూవీ యూనిట్ దీపావళి సమయంలో గ్రాండ్ ప్రమోషన్స్ ప్లాన్ చేసింది. కానీ విజయ్ చుట్టూ ఉన్న పరిస్థితులు స్పష్టంగా లేకపోవడంతో, ఇప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. అభిమానులు కూడా ఈ సినిమాపై ఏం జరుగుతుందో అనే ఉత్కంఠతో ఉన్నారు. 'జన నాయకన్' విజయ్ సినీ జీవితానికి ముగింపు కావొచ్చు, కానీ అదే సినిమాతో ఆయన రాజకీయ జీవితాన్ని ప్రారంభించాలనుకుంటున్నారు. కానీ ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితుల్లో సినిమా రిలీజ్ పైనే సందేహాలు తలెత్తుతున్నాయి. విజయ్ ఈ సమస్యల్ని అధిగమించి సినిమాను సమయానికి విడుదల చేస్తారో లేదో చూడాలి!



## తెలుగు ఇండస్ట్రీకి పూజా హెగ్డే రీ ఎంట్రీ..

తెలుగు, తమిళ భాషల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ పూజా హెగ్డే, కొంత గ్యాప్ తరువాత మళ్లీ తెలుగు ఇండస్ట్రీకి రీ ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. ఆమె నటించే తాజా చిత్రం, ప్రముఖ మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తున్న సినిమా. ఈ ప్రాజెక్ట్ కి రవి నెలకూడితి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో వేగంగా జరుగుతోంది. ఈ సినిమాతో పూజా హెగ్డేకి టాలీవుడ్‌లో మంచి బ్రేక్ వస్తుందని ఫ్యాన్స్ ఆశపడుతున్నారు. ఇటీవల ఓ ప్రముఖ వెబ్ పత్రికలో వచ్చిన కథనాల ప్రకారం, పూజా హెగ్డేకు ఈ సినిమాలో నటించేందుకు రూ. 3 కోట్లు పారితోషికంగా ఇచ్చారని తెలుస్తోంది. ఇది ప్రస్తుతం టాలీవుడ్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల పూజా హెగ్డేను టాలీవుడ్ నిర్మాతలు పెద్దగా సంప్రదించట్లేదనే వార్తలు వైరల్ అయ్యాయి. దీనికి ప్రధాన కారణం ఆమె డిమాండ్ చేస్తున్న రెమ్యూనరేషన్ ఎక్కువగా ఉండటమేనని తెలుస్తోంది. అయితే ఇప్పుడు దుల్కర్ సినిమాలో ఆమెకు భారీ పారితోషికం ఇవ్వడం చూస్తే, టాలీవుడ్‌లో పూజాకి ఇంకా క్రేజ్ ఉందని అర్థమవుతోంది. పూజా హెగ్డే ఇటీవల రజనీకాంత్ సినిమా కూలీలో "మోనికా" పాటలో చేసిన స్పెషల్ అప్పీరెన్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆ పాట యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లోకి రావడంతో, మళ్లీ పూజా హవా మొదలైంది. ఈ క్రేజ్‌ని ఉపయోగించుకొని ఆమె మళ్లీ టాలీవుడ్‌లో మంచి అవకాశాలు దక్కించుకుంటోంది. ఈ సినిమా హిట్ అయితే, పూజా హెగ్డే టాలీవుడ్‌లో మరోసారి వరుస అవకాశాలు అందుకునే ఛాన్స్ ఉంది. ప్రేక్షకుల్లో ఇప్పటికీ ఆమెకి ఉన్న ఫాలోయింగ్, గ్లామర్, డాన్సింగ్ టాలెంట్ దృష్ట్యా, నిర్మాతలు మళ్లీ ఆమెపై దృష్టి పెట్టే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తానికి, పూజా హెగ్డే దుల్కర్ సినిమాతో తిరిగి టాలీవుడ్‌లో అడుగుపెడుతుండగా, ఆమెకు ఇచ్చిన భారీ పారితోషికం చూస్తే, పూజ రీ ఎంట్రీ ఏ రేంజ్‌లో ఉందో అర్థమవుతోంది.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**




**మంచిర్యాల, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, పోలీస్ అధికారులు, ఎన్నికల అధికారులు, జిల్లా పరిషత్, పంచాయతీ శాఖల అధికారులతో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా ఈ నెల 9వ తేదీన జెడ్ పి టి సి, ఎం పి టి సి స్థానాల మొదటి విడత ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ కొరకు బందోబస్తు, అధికారులు, సిబ్బంది నియామకం ఇతర ఎన్నికల అంశాలకు సంబంధించి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జెడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి. ఎన్నికలు ప్రతి జిల్లాలో రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని, నామినేషన్ల స్వీకరణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ సజావుగా చేపట్టాలని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండి నామినేషన్ ప్రక్రియ సమీక్షించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో అక్టోబర్ 23వ తేదీన నిర్వహించు మొదటి విడత ఎన్నికలలో 9 జెడ్.పి.టి.సి., 62 ఎం.పి.టి.సి. స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈనెల 9వ తేదీన నామినేషన్ల స్వీకరణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని, ఎన్నికల నిర్వహణలో వివిధ విభాగాలకు సంబంధించిన నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది, పోలీసు శాఖ అధికారులు సరిపడా అందుబాటులో ఉన్నారని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి కచ్చితంగా పాటించాలి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**



ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని, నామినేషన్ల ప్రక్రియ నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని అన్నారు. హైదరాబాద్ నుంచి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో రెండో సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలలో భాగంగా గురువారం నుంచి జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల మొదటి విడత ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని అన్నారు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ కోసం బందోబస్తు అధికారులు, సిబ్బంది నియామకం ఇతర ఎన్నికల అంశాలకు సంబంధించి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ప్రతి జిల్లాలో రెండు విడతల్లో నిర్వహించనున్నామని చెప్పారు. నామినేషన్ల స్వీకరణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ సజావుగా చేపట్టాలని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండి నామినేషన్ ప్రక్రియ సమీక్షించాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో ఎనిమిది జడ్పీటీసీ, 71 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వ హించను న్నామని చెప్పారు. ఇందులో భాగంగా నామినేషన్ల స్వీకరణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధం ఉన్నామని తెలిపారు. రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ అం దించామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం సజావుగా సాగేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్ పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై కళాజాత

**కాసిపేట, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం సోమగూడెంలో బుధవారం కళాజాత కార్యక్రమం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు, ఓటు హక్కు వినియోగంపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం ఆధ్వర్యంలో కళాజాత ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు మురళి, లచ్చన్న, రమేష్, పోశం పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి నెట్ బాల్
# పోటీలకు విద్యార్థుల ఎంపిక



**కాసిపేట, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఎం.అర్జున్, జి. వికాస్ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. నెట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ నెల 9, 10వ తేదీల్లో మహబూబాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీల్లో జూనియర్స్ విభాగంలో ఎంపికైన విద్యార్థులు పాల్గొన నున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్, వ్యాయమ ఉపాధ్యాయుడు పి. శ్రీనివాస్ గౌడ్, పాఠశాల సిబ్బంది అభినందించారు.

# 'ప్రతి రోజు నామినేషన్ రిపోర్టులు పంపించాలి'

**ఆదిలాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి ప్రతి రోజు త్వరగా రిపోర్టును పంపించాలని కలెక్టర్ రాజర్షి షా బుధవారం అధికారులకు సూచించారు. సంబంధిత వెబ్‌సైట్‌లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను అప్‌లోడ్ చేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే అవి ఆధారాలుగా ఉపయోగపడతాయన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి




**కెరమెరి, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

సమిష్టి కృషితో స్థానిక సంస్థల ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయాలని జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం కెరమెరి మండలంలో అయన పర్యటించారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన బీఆర్ ఎస్, బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ

**లోకేశ్వరం, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని మామిడి పపేశ్వర్, లక్ష్మణ్ తల్లి గంగవ్వ చనిపోయిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు లోలం శ్యామ్ సుందర్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ శ్యామ్ సుందర్ వారిని పరామర్శించారు. బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు బండి ప్రశాంత్,అనిల్, సందీప్, నందు, సాయినాథ్ ఉన్నారు.



# భూభారతి దరఖాస్తులు పరిష్కరించాలి

**తహసీల్దార్లతో కలెక్టర్ వెంకటేష్ ధోత్రే సమీక్ష**

**కాగజ్‌నగర్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై డివిజన్ లోని మండలాల తహసీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి గ్రామసభలలో అందిన ప్రతి దరఖాస్తును రికార్డుల తో సరిచూసి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. పేరు, తండ్రి పేరు, ఇంటిపేరు, విస్తీర్ణం, విరాసత్ పట్టా మార్పిడి, డిజిటల్ సంతకం కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తులను పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. అనంతరం మం డలాల వారీగా పెండింగ్ దరఖాస్తుల వివరాలపై సమీక్షించారు. అనంతరం2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే కాగజ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, జెడ్‌పిటిసి స్థానాల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా పరిషత్ ముఖ్య



కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ లతో కలిసి సందర్శించి కౌంటింగ్ చేపట్టే గదులు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎం పి టి సి, జెడ్ పి టి సి స్థానాల కౌంటింగ్ కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్నందున రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ గదులలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా తమ ఓటును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.




**ఆదిలాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

**తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు దాదాపు లైన్ క్లియర్ అయినట్లే. బీసీ రిజర్వేషన్ల అంశం విచారణ సందర్భంగా గురువారం నాడు విడుదలయ్యే ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలుపుదల చేస్తూ స్టే ఇవ్వాలన్న పిటిషనర్ వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో గురువారం యథావిధిగా నోటిఫికేషన్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేయనుంది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల ప్రక్రియపై చర్చించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు తామంతా సిద్ధంగా ఉన్నామని అన్ని జిల్లాల కలెక్టర్లు ఈసీకి తెలిపారు. నానినేషన్ల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూసుకోవాలని ఈసీ ఆదేశించారు.**

- ముహూర్తం ఉదయం 10:30
- 9న ఎన్నికల నోటిఫికేషన్
- జెడ్పీటీసీ, ఎంపీటీసీల నామినేషన్ల స్వీకరణ
- ఉత్కంఠ రేపుతున్న బీసీ రిజర్వేషన్..
- రేపటికి వాయిదా వేసిన హైకోర్టు
- నామినేషన్ల స్వీకరణపై స్టేకు నిరాకరణ
- యథావిధిగా సాగనున్న ఎన్నికల ప్రక్రియ
- కోర్టు తీర్పు కోసం ఆశావహుల ఎదురుచూపు

- నేడు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్
- రెండు విడతల్లో పరిషత్ ఎన్నికలు..
- మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు
- తొలి విడత నేటి నుంచి 11వరకు నామినేషన్ల స్వీకరణ
- 15న ఉపసంహరణ.. 23న ఎన్నికలు..
- రెండో విడత 13 నుంచి 15వరకు నామినేషన్లు
- 19న ఉపసంహరణ.. 27న ఎన్నికలు..
- నవంబరు11న రెండు విడతల ఓట్ల లెక్కింపు

బీసీల రిజర్వేషన్ అంశం ఉత్కంఠ రేపుతోంది. బుధవారం విచారణ జరిపిన హైకోర్టు తాడో పేడేతేల్చుతుందని అంతా అనుకుంటే గురువారానికి వాయిదా వేసి అశావహుల్లో టెన్షన్ పెంచింది. బుధవారం ఉదయం బీసీ రిజర్వేషన్ల జీవోను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ చేపట్టారు. కొద్దిసేపటికే విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. 2 గంటల తర్వాత సుదీర్ఘ వాదానలు జరగగా.. కోర్టు విచారణ గురువారానికి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం రెండున్నరకు తదుపరి విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది. గురువారం మరిన్ని వాదనలు వినిపిస్తామని ప్రభుత్వం తరపు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ సమయంలో పిటిషనర్ల తరపు లాయర్లు.. గురువారమే నోటిఫికేషన్ ఇస్తారని.. హైకోర్టు నిర్ణయం వచ్చే వరకూ నోటిఫికేషన్ జారీ చేయకుండా చూడాలని కోరారు. అయితే హైకోర్టు ఈ అంశాన్ని పట్టించుకోలేదు. నోటిఫికేషన్ జారీ చేయకుండా ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదు. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకారం.. గురువారం ఉదయం నోటిఫికేషన్ రానుంది. అలాగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు.

**వాడీవేడిగా.. వాదనలు..**

బుధవారం పిటిషనర్ల తరపులాయర్లు, ఇటు ప్రభుత్వ తరపు లాయర్లు ఘాటుఘాటుగా తమ వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరపున అభిషేక్‌మను సింఘ్వీ వాదనలు వినిపించారు. బీసీ రిజర్వేషన్లపై అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించాయని చెప్పారు. జీవోపై స్టేఇవ్వాలని కోరడం సరైంది కాదని.. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్లు పెంచుకునే అవకాశం ప్రభుత్వానికి ఉందన్నారు. ఏక సభ్య కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా 42 శాతానికి బీసీ రిజర్వేషన్ల పెంపు జరిగిందని, 97 శాతం ఇంటింటి సర్వే జరిగింది.. బిల్లును గవర్నర్ ఇప్పటివరకు ఆమోదించలేదు.. తిరస్కరించ లేదని అభిషేక్‌మను సింఘ్వీ తెలిపారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదనేది సుప్రీంకోర్టు సూచనేనని చట్టం కాదన్నారు.

**పిటిషనర్ల తరపు నుంచి..**

ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైనా.. రిజర్వేషన్లు 50 శాతం మించితే.. ఎన్నికలు రద్దవుతాయని సుప్రీంకోర్టు నిబంధన ఉందని పిటిషనర్ తరపు లాయర్ ప్రస్తావించారు. ట్రిపులెస్ట్ లేకుండా రిజర్వేషన్లు పెంపు సాధ్యం కాదని 2021లో సుప్రీంకోర్టు కీలక మార్గదర్శకాలను గుర్తు చేశారు. ట్రిపుల్ టెస్టు లేకుండా రిజర్వేషన్లు పెంచొద్దని సుప్రీం ఇచ్చిన మార్గదర్శకాలను కోర్టు దృష్టికి తీసుకు వచ్చారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలంటే ప్రత్యేకంగా కమిషన్ ఏర్పాటు చేయాలి.. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దన్న సుప్రీంకోర్టు తెలిపిందన్నారు. కేవలం షెడ్యూల్ మాత్రమే విడుదల చేశారని వివరణ.. 4 అంశాల ఆధారంగా జీవో 9 ఛాలెంజ్ చేస్తున్నామన్నారు. వన్ మ్యాన్ కమిషన్ నివేదిక బయట పెట్టలేదు.. ట్రిపుల్ టెస్టు లేకుండానే రిజర్వేషన్లు 50 శాతం మించకూడదన్నారు. అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లు ఎప్పుడు పాసైందని చీఫ్ జస్టిస్ వాదనల సమయంలో అడిగారు. ఆగస్ట్ 31 రెండు సభల్లో పాసైందని గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉందని తెలిపారు.

**గురువారం నోటిఫికేషన్..!**

రాష్ట్రంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు గురువారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఉదయం 10.30 నుంచి అధికారులు నామినేషన్లు స్వీకరించనున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై హై కోర్టుల విచారణ నేపథ్యంలో నోటి ఫికేషన్ పై స్టే ఇవ్వాలని పిటిషనర్ కోరగా.. పరి గణనలోకి తీసుకోలేదు. దీంతో రేపటి నుంచి ఎన్నికల ప్రక్రియ యథావిధిగా సాగనుంది.

**రెండు విడతల్లో..**

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను రెండు విడతల్లో, సర్పంచ్ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహిం చనున్నట్లు ఎన్నికల కమిషనర్ తెలిపారు. మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, తర్వాత వార్డులు, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించను న్నారు. అక్టోబర్ 9వ తేదీ నుంచి ఎన్నికల ప్రక్రియ మొదలవుతుంది. అదేరోజు నుంచి నామినేషన్లు స్వీకరించను న్నారు. మొత్తం 5 ఫేజ్ లుగా ఎన్నికలు జరుగుతాయి. అక్టోబర్ 23న ఎన్నికలు, రెండో ఫేజ్ 27న ఎన్నికలు నిర్వహించనున్నారు.



## హైరిస్క్ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**మంచిర్యాల, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో హైరిస్క్ పిల్లలకు వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పిల్లల ఆరోగ్య స్థితిని ప్రతీరోజు తల్లిదండ్రులకు వివరించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అనిత అన్నారు. బుధవారం ఆమె ఎంసీహెచ్‌ను సందర్శించి పిల్లలకు అందిస్తున్న వైద్య సేవలు, వ్యాక్సిన్ కేంద్రం పరిశీలించారు. వ్యాక్సిన్ నిల్వలు సిద్ధం చేసుకోవాలని, ప్రతీ బుధ, శనివారాల్లో అన్ని ఆరోగ్య ఉపకేంద్రాల్లో పిల్లలకు వ్యాక్సిన్ వేయాలని సూచించారు. కార్యక్రమంలో డీపీహెచ్ఎన్ పద్మ, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

**పైలేరియా రక్తపరీక్షల కిట్ల వినియోగంపై అవగాహన**

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం పైలేరియా నియంత్రణకు ఈ నెల 13నుంచి జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న సర్వేలో రక్తపరీక్ష కిట్ల వినియోగంపై అవగాహన కల్పించారు. డీఎంహెచో డాక్టర్ అనిత, జోనల్ మలేరియా అధికారి డాక్టర్ సునీల్ కుమార్ జిల్లాలోని ల్యాబ్ టెక్నీషియన్లకు కిట్ల వినియోగంపై వివరించారు. ఈ కార్యక్రమంలో కీటక జనిత వ్యాధుల కన్సల్టెంట్ సైదులు, నాగయ్య, డీపీవో ప్రశాంతి, మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు.

## దాడి కేసులో యువకుల అరెస్టు

**జైపూర్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

దాడి కేసులో మండలంలోని కుందారం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులను అరెస్టు చేసి రిమాండు తరలించినట్లు శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీధర్ కలిసి వివరాలు వెల్లడించారు. కుందారం గ్రామానికి చెందిన దాసరి నరేశ్, మారెం అజయ్, బోగే ప్రశాంత్లు చెడు వ్యసనాలకు బానిసై గ్రామంలో అల్లర్లు సృష్టిస్తున్నారు. గత నెలలో జక్కం అంజన్నకు చెందిన ఆటోను ఇంటి నుంచి దొంగిలించారు. ఆటో అదుపుతప్పి బోల్తాపడగా మళ్లీ తీసుకొచ్చి ఇంటి వద్ద పెట్టి పారిపోయారు. ఇదే విషయాన్ని అంజన్న ప్రశ్నించగా ఆయనపై బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ నెల 4న అర్ధరాత్రి అంజన్న ఇంటికి వచ్చి మూడు



సీసీ కెమెరాలను పగులగొట్టి అతడిపై దాడి చేసి పారిపోయారు. దీంతో వారిపై కేసు నమోదు చేసి చెన్నూర్ కోర్టులో హాజరుపర్చినట్లు సీఐ తెలిపారు.

## ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ సంతకాల సేకరణ

**లక్ష్మణచాంద, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**



బీజేపీ తన అధికారాన్ని దుర్వి నియోగం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను అణ చివేయాలని చూస్తోందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్, డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు ఆరోపించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం కనకాపూర్‌లో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రాహుల్ గాంధీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాల్పడిన ఓట్ల చోరీపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, నిర్మల్, సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు సోమా భీమ్రెడ్డి, అబ్దుల్ హాది, పార్టీ మండల అధ్యక్షుడు తక్కల విద్యాసాగర్ రెడ్డి, నర్సయ్య, ఒడ్నాల రాజేశ్వర్, బుజంగా శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. నిర్మల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలో బుధవారం ఓటు చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వివిధ వ్యాపార కోడలు విద్యాసంస్థలు ప్రజల వద్దకు వెళ్లి పార్లమెంట్ ఇన్చార్జి రాంభూపాల్ డిసిసి అధ్యక్షులు శ్రీ ఆర్ రావు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమా న్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేషనల్ సైనిక్ స్కూల్‌కు బోథ్ విద్యార్థి

**బోథ్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**



బోథ్ పట్టణంలోని స్థానిక నాగభూషణం హైస్కూల్ పాఠశాలకు చెందిన కొచ్చర్ల విక్రుర్వన్ అనే 6వ తరగతి విద్యార్థికి నేషనల్ సైనిక్ స్కూల్‌లో సీటు లభించింది. ఇటీవల విడుదలైన 3వ లిస్టులో ఝార్కండ్ రాష్ట్రంలోని టిలైయా సైనిక్ స్కూల్‌కు ఎంకైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ కిషోర్ కుమార్ తెలిపారు. తల్లిదండ్రులు కిరణ్,మాధవిలు స్థానిక గురుకుల పాఠశాలలో సీఆర్టిలుగా పని చేస్తున్నారు.

## అత్యాచార నిందితుడికి పదేళ్ల జైలు

**ఆదిలాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

అత్యాచార ఘటనలో నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష, రూ. పది వేలు జరిమానా విధిస్తూ ఆదిలాబాద్ ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు బుధవారం తీర్పును వెలువరించారు. లైజన్ అధికారి గంగాసింగ్ తెలిపిన వివరాల మేరకు.. బేల మండలంలోని ఓ గ్రామానికి చెందిన నేరస్థుడు నగేశ్ 2023 నవంబర్ 8న చేనులో పత్తి ఏరుతున్న బాధితురాలు ఒంటరిగా ఉండటాన్ని చూసి అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో బాధితురాలు బేల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. పోలీసులు కోర్టులో నివేదిక సమర్పించారు. పీపీ ఏఏ రహీం సాక్షులను విచారించి శిక్షను ఖరారు చేశారు.

## గంజాయి విక్రయదారుడి అరెస్ట్

**ఆదిలాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలోని సాత్నాల క్వార్టర్స్ ఆవరణలో గంజాయి విక్రయిస్తున్న నిందితుడిని బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. పట్టణంలోని బొక్కల్గూడకు చెందిన మహ్మద్ అవేజ్ వద్ద 15 గ్రాముల గంజాయి లభ్యమైనట్లు పేర్కొన్నారు.




# ప్రజల సమస్యలపై బాధ్యతయుతంగా వ్యవహరించాలి

**మావల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
ప్రజల సమస్యలపై బాధ్యతయుతంగా వ్యవహరించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. బుధవారం మావల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా జరగకుండా గస్తీ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆర్థిక నేరాల కట్టడికి చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్‌ఖు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల వ్యవహరిస్తున్న తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆదరణను పరిశీలించి పరిశుభ్రత పై దృష్టి సారించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి కేసుల దర్యాప్తు బాధితులకు న్యాయం జరిగేలా వేగవంతంగా ఉండాలని సూచించారు. పోలీసు వ్యవస్థ ప్రజలకు న్యాయం చేసినప్పుడు, వ్యవస్థపై ఉన్న నమ్మకం, విశ్వాసం మరింత ఉన్నత స్థానాలకు చేరుతుందని సూచించారు. ఆర్థిక నేరాలు జరగకుండా రాత్రి సమయాలలో మరింత పరిష్కంగా గస్తీ నిర్వహిస్తూ పెట్రోలింగ్ నిర్వహిస్తూ బీట్ సిస్టం ను పక్కద్బందీగా నిర్వహించాలని సూచించారు. నేరస్తులను పట్టుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల సమయం విపిఓ విధానం అమలు చేసి వార్డులలో, గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కచ్చితమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమాచార వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడు, పోలీస్ వ్యవస్థకు శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా కాపాడుతుందని సూచించారు. పట్టణంలో ఆర్థిక నేరాలు వైట్ కలర్ నేరస్తులు ప్రజలను మోసగిస్తున్న సందర్భాలలో అవగాహన కార్యక్రమంలో చేపట్టి చైతన్య పరచాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, మావల సీఐ కర్ర స్వామి ఎస్సైలు ప్రవీణ్ రాజ శేఖర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మర్లపల్లి అడవుల్లో చిరుత సంచారం

**బోథ్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
బోథ్ మండలంలోని మర్లపల్లి శివారులో చిరుత సంచారం కలకలం రేపింది. బుధవారం మర్లపల్లి గ్రామ సమీపంలో చిరుత ఆవుపైన దాడి చేసింది. ఆవుపై చిరుత దాడి చేసిన సీసీ ఫుటేజీ అటవీ అధికారులకు చిక్కింది. వృద్ధులు, చిన్నపిల్లలు, రైతులు అడవుల్లోకి వెళ్లకూడదని ఎఫ్ఆర్‌వో ప్రణయ్ తెలిపారు.

## పులిదాడిలో గేదె మృతి

**కాగజ్‌నగర్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ మండలంలోని అనుకోడ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో రైతు బైరీగోపికి చెందిన గేదె బుధవారం అనుమానాస్పదంగా మృతి చెందింది. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. గేదె మృతికి పులి దాడే కారణమా లేదా ఇతర జంతువులు దాడి చేశాయా అన్న విషయం తెలియరాలేదు.



## రహదారిపై నడవలేక పోతున్నాం



**కౌటాల, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
కౌటాల మండలం పార్ది గ్రామ రహదారి రోడ్‌పై నడవలేక పోతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రహదారిపై లారీలను అడ్డుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రహదారి గుండా అధిక లోడ్‌తో నిత్యం భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో రోడ్డు గుంతలు పడి నడవలేని స్థితికి చేరిందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఆగని పసిడి రికార్డులు.. తులం రూ.1.26 లక్షలు

**ఆదిలాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
బంగారం ధరలు వరుసగా కొత్త రికార్డులను నమోదు చేస్తూ సామాన్యులకు షాక్‌కు గురిచేస్తున్నాయి. గడిచిన నెల రోజులుగా పసిడి రోజుకొక కొత్త గరిష్ఠాలను అధిగమిస్తున్నాయి. తాజాగా బుధవారం కూడా బంగారం ధరలు సరికొత్త మార్కుకు చేరాయి. దేశ రాజధాని ఢిల్లీలో స్వచ్ఛమైన బంగారం పది గ్రాములు రూ. 1.24 లక్షలకు చేరుకుంది. దీనికి ప్రధానంగా అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితి, అమెరికా ఫెడరల్ ప్రభుత్వం షట్‌డౌన్ వంటి పరిణామాల మధ్య పెట్టుబడిదారులు బంగారంలో మరింత పెట్టుబడికి సిద్ధమవడంతో ధరలు అమాంతం పెరుగుతూనే ఉన్నాయి. గ్లోబల్ మార్కెట్లలోనూ ఔన్స్ బంగారం తొలిసారిగా 4,000 డాలర్లను దాటి బుధవారం సాయంత్రానికి 4,064.80 డాలర్ల వద్ద ఉంది. హైదరాబాద్ మార్కెట్‌లో బుధవారం సాయంత్రం 6 గంటల సమయానికి 24 క్యారెట్ల స్వచ్ఛమైన పది గ్రాముల బంగారం ధర రూ.



1,910 పెరిగి రూ.1,26,793 వద్ద ఉంది. ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల 10 గ్రాములు రూ. 1,750 పెరిగి రూ.1,16,227 పలుకుతోంది. అటు వెండి సైతం కిలో రూ.1.70 లక్షలు చేరుకంది. గ్లోబల్ మార్కెట్‌లో వెండి ఔన్సు 49.32 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.75గా ఉంది.



## ప్రహరీ కూలి 15 మేకలు మృతి

**చెన్నూర్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
చెన్నూర్ రజకవాడలో ప్రమాదవశాత్తు ప్రహరీ కూలిన ఘటనలో 15 మేకలు మృతి చెందాయి. కాలనీవాసులు తెలిపిన వివరాలు.. రజక కులానికి చెందిన సమ్మయ్య కులవృత్తిని వదిలి మేకల పెంపకంతో జీవనం సాగిస్తున్నాడు. సమ్మయ్యకు 20 మేకలు ఉండగా పట్టణానికి చెందిన మరికొంత మంది మేకలను కాస్తున్నాడు. ఇందుకు ఒక పాత ఇంటి ఆవరణను అద్దెకు తీసుకున్నాడు. వారం రోజుల పాటు కురిసిన వర్షాలకు మట్టిగోడలు తడిసి ఉండడంతో బుధవారం ప్రహరీ కూలి 15 మేకలు మృతి చెందగా ఆరు మేకలకు గాయాలయ్యాయి. సుమారు రూ. 2 లక్షల నష్టం వాటిల్లిందని బాధితుడు సమ్మయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. సంఘటన స్థలాన్ని రెవెన్యూ ఇన్స్పెక్టర్ అజీజ్ సందర్శించి పంచనామా చేసి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు

## విద్యుదాఘాతంతో గాయాలు

**ముథోల్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
మండలంలోని సింగన్‌గాం గ్రామంలో బుధవారం సాయంత్రం విద్యుదాఘాతంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అశోక్ పటేల్ గ్రామంలో పిండిగిర్ని నడిపిస్తూ ప్రైవేట్ ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్నాడు. ఇంట్లో విద్యుత్ సమస్య రావడంతో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మరమ్మతులు చేపట్టే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే గమనించిన స్థానికులు తానూరులోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం భైంసాలోని ప్రైవేట్ ఆసుపత్రికి, అనంతరం నిజామాబాద్‌కు తరలించారు. ఈ విషయమై లైన్‌మెన్ రాజన్నను వివరణ కోరగా ఎల్సీ తీసుకోకుండా మరమ్మతులు చేపట్టడంతో ప్రమాదం జరిగిందన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయాలు

**దండేపల్లి, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
మండలంలోని మేదరిపేట వద్ద బుధవారం బైక్‌ను బొలెరో వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో నాగసముద్రం గ్రామానికి చెందిన సిద్ధార్థ అనే యువకుడి కుడికాలు విరిగింది. స్థానికులు గమనించి వెంటనే క్షతగాత్రుడిని 108 వాహనంలో మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన చోట రోడ్డుపై గుంతలు ఉండడంతో తరుచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## 'పాలఘోరీ'పై ప్రత్యేక నిఘా

**అక్కడే తిష్టవేసిన అటవీ సిబ్బంది**

**సంఘటన పునరావృతం కాకుండా చర్యలు**

**జన్నారం, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
అటవీశాఖ అధికారులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన పాలఘోరీ ఘటన మళ్లీ పునరావృత్తం కాకుండా ఉండేందుకు ఆశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. రెండేళ్ల క్రితం కూడా ఇలాంటి సమస్య ఏర్పడటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఏ క్షణంలోనైనా ఆదివాసీ గిరిజనులు గుడిసెలు వేసుకునే అవకాశం ఉండడంతో అటవీశాఖ అధికారులు అదే ప్రాంతంలో తిష్ట వేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా పెంచారు.

**గుడిసెలు తొలగింపు...**
జన్నారం అటవీ డివిజన్, ఇందనపల్లి రేంజ్ కవ్వాల్ అటవీ సెక్షన్, సోనాపూర్ తండా బీట్ పాలఘోరీ ప్రాంతంలో జరిగిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్, జైనూర్, లింగాపూర్ మండలాలకు చెందిన సుమారు వందమంది ఆదివాసీ గిరిజనులు ఆగస్టు 4న ఈ ప్రాంతంలో తాత్కాలికంగా గుడిసెలు వేసుకుని ఆవాసం ఏర్పాటు చేసుకున్నారు. అటవీ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు వారికి పలుసార్లు కౌన్సిలింగ్ ఇచ్చి ఆప్రాంతాన్ని ఖాళీ చేయాలని సూచించారు. కానీ, వారు వెళ్లకపోగా సెప్టెంబర్ 18న రాత్రి సుమారు 350 టేకు చెట్లను నరికారు. అడ్డుగా వెళ్లిన అటవీశాఖ అధికారులపై దాడులకు పాల్పడ్డారు. దీంతో 26 మందిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల సహాయంతో అడవిలో వేసుకున్న గుడిసెలను తొలగించారు.

**ప్రత్యేక నిఘా...**
గుడిసెలు తొలగించిన తర్వాత మళ్లీ ఎప్పుడైనా ఆదివాసీ గిరిజనులు తిరిగి ఆ ప్రాంతానికి వచ్చే అవకాశం ఉందని జిల్లా అటవీ శాఖ అధికారి శివ్‌ఆశిష్ సింగ్ పది రోజుల పాటు అక్కడే ఉండాలని టాస్క్ ఫోర్స్ అధికారులను ఆదేశించారు. జన్నారం అటవీ డివిజనల్ అధికారి రామ్మోహన్ ఇందనపల్లి, జన్నారం, తాళ్లపేట అటవీ రేంజ్లలోని సిబ్బందికి రోజువారీగా డ్యూటీలు వేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఒక టీం, మధ్యాహ్నం నుంచి సాయంత్రం 7 గంటల వరకు మరో టీం, సాయంత్రం 7గంటల నుంచి తెల్లవారుజాము వరకు మరో టీంను ఏర్పాటు చేసి నిఘా పెట్టారు. వీరితో పాటుగా ఇందన్పల్లి రేంజ్ అధికారి శ్రీకాంత చారి, టాస్క్ ఫోర్స్ రేంజ్ అధికారి శ్రీనివాస్ పర్యవేక్షణ చేస్తున్నారు. అంతేకాకుండా పాలఘోరీ ప్రాంతంలోని అటవీ సిబ్బందిలో మార్పులు చేశారు. డీఆర్వో, సెక్షన్ అధికారి, బీట్ అధికారులను నూతనంగా నియమించారు. ఇక్కడి సిబ్బందిని మరో చోటుకు పంపించి కొత్తవారిని నియమించారు. విధుల్లో



చిన్న నిర్లక్ష్యం ప్రదర్శించినా వేటు తప్పదని సంకేతాలు ఇవ్వడంతో సిబ్బంది భయంతో విధులు నిర్వర్తి స్తున్నట్లు తెలుస్తోంది.

**కందకాల తవ్వకం...**
పాలఘోరీ ప్రాంతంలో విలువైన టేకు చెట్లు నరికివేతకు గురి కావడాన్ని సీరియస్‌గా తీసుకున్న అటవీ అధికారులు ఆ ప్రాంత పరిసరాల్లో చుట్టూ కందకాలను తవ్వించారు.



# అలుగు విక్రయించేందుకు ప్రయత్నం

- రూ.5 లక్షలకు విక్రయించేందుకు బేరం..
- ముగ్గురు నిందితుల అరెస్టు.. ఇద్దరు పరారీ
- ఇన్‌చార్జీ డీఎఫ్‌వో రేవంత్ చంద్ర

**ఆదిలాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా అటవీ క్షేత్రంలో కనిపించే అరుదైన అలుగును విక్రయించేందుకు ప్రయత్నించిన ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఇన్‌చార్జి అటవీ అధికారి రేవంత్ చంద్ర తెలిపారు. ఆదిలాబాద్‌లోని అటవీ కార్యాలయంలో మీడియా కు వివరాలను వెల్లడించారు. గాదిగూడ మండలం అర్జుని గ్రామానికి చెందిన పెందూర్ మహేశ్, కినక శంకర్, పెందూర్ జుగ్నాధ్‌లు తమ పొలాల్లో అలుగును పట్టుకుని రూ.5 లక్షలకు బేరం కుదుర్చుకున్నారన్నారు. పక్కా సమాచారంతో వారిని ట్రాప్ చేసి పట్టుకున్నామని, మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని పేర్కొన్నారు. అరుదుగా కనిపించే అలుగుకు విదేశాల్లో డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, ఇక్కడి నుంచి వాటిని అక్రమంగా తరలించే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. వన్య ప్రాణులను వేటాడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, కొంత మంది ఇటీవల అటవీ జంతువుల కోసం కరెంటు తీగలతో పాటు ఉచ్చులు బిగిస్తున్నారని అటువంటి వారితపై కఠిన చర్యలు తీసుకో వ డంతో పాటు నాన్ బెయిలేబుల్ కేసులు నమోదు చేస్తామన్నారు.



# విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

- ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా
- గిరిజన ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ





**ఆసిఫాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఉట్నూర్ ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను బుధవారం సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భజనం అంశాలను పరిశీలించి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని చెప్పారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో దోమల వల్ల వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. వసతి గృహ పరిసరాల్లో వర్షపు నీరు నిలువ ఉండకుండా నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి రోజు వంట శాఖ, స్టోర్ రూం, తాగునీరు మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పని సరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు పీరియడ్ సమయానికి స్టాఫ్ రూంలో కాలక్షేపం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలనలో నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయులకు షోకాజు నోటీసులు జారీ చేశారు.



# చిత్తగూడ గ్రామాన్ని సందర్శించిన అధికారులు

**నార్నూర్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
గ్రామానికి రోడ్డు సౌకర్యంతో పాటు మౌలిక వసతులు కల్పించకుంటే ఎన్నికలు బహిష్కరిస్తామని మండలంలోని మాలేపూర్ పంచాయతీ పరిధి చిత్తగూడ గ్రామస్తులు వారం క్రితం ఉమ్రీ వాగు వద్ద నిరసన వ్యక్తం చేసిన విషయం విధితమే. ఈ మేరకు గ్రామాన్ని స్థానిక తహసీల్దార్ జాడి రాజలింగు, ఎంపీడీవో గంగాసింగ్, ఎస్సై అఖిల్ బుధవారం సందర్శించారు. సమస్యలపై ఆరా తీశారు. గ్రామానికి కనీసం రోడ్డు సౌకర్యం లేదని, రవాణా కష్టాలు తప్పడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరారు. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రస్తుతం ఎలాంటి అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం లేదని అధికారులు పేర్కొన్నారు. రోడ్డుకు మరమ్మతులు, కల్వర్టు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కల్వాల్‌లో పులుల గణనపై అటవీ సిబ్బందికి శిక్షణ



**జన్నారం, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
జన్నారం అటవీ డివిజన్ కేంద్రంలో పులుల గణన సర్వేపై బుధవారం అటవీ సిబ్బందికి ఎఫ్‌డీవో రామ్మోహన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. డివిజన్‌లోని సిబ్బందికి ఎఫ్‌డీవోతో పాటుగా ఫారెస్ట్ ఫీల్డ్ బయోలజిస్టు ఎల్లం శాఖాహార, మాంసాహార జంతువులను లెక్కించడంపై సూచనలు చేశారు. మూడు రోజులు మాంసాహార జంతువుల గణన ట్రయల్ రన్, మరో మూడు రోజులు ట్రాజెక్ట్ లైన్‌లో శాఖాహార జంతువులు సర్వే చేయాలని తెలిపారు. జంతువుల అడుగులు, మలం, వెంట్రుకలు, చెట్లపై పడిన గోర్ల ఆనవాళ్లు, నేరుగా చూడడం ద్వారా వన్యప్రాణులను లెక్కించాలని సూచించారు. ఈ సమావేశంలో రేంజ్ అధికారులు శ్రీధరచారి, సుష్మారావు, మమత, సిబ్బంది పాల్గొన్నారు.

# నవోదయ దరఖాస్తులకు గడువు పొడిగింపు

**కాగజ్‌నగర్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
జవహర్ నవోదయ విద్యాలయంలో 9, 11వ తరగతుల ప్రవేశాలకు దరఖాస్తుల గడువును ఈనెల 21 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ రేపాల కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026 -27 విద్యాసంవత్సరానికి 9, 11వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 9వ తరగతికి, 10వ తరగతివిద్యార్థులు 11వ తరగతి చదువుకునేందుకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

# ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత సమాచారం)**
ఆర్టీసీ సేవలను ప్రయాణికులు సద్వి నియోగం చేసుకోవాలని రీజినల్ మేనేజర్ ఎస్.భవానీ ప్రసాద్ అన్నారు. దసరా పండుగ పురస్కరించుకొని ఆర్టీసీ ఆధ్వర్యంలో లక్కీ డ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు బుధవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో లక్కీ డ్రా నిర్వహించి విజేతలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 27నుంచి అక్టోబర్ 6వరకు ఆర్టీసీలో ప్రయాణించిన వారిలో రీజియన్ వ్యాప్తంగా ముగ్గురిని డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. పండుగ సమయంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సేవలు అందించామన్నారు. అనంతరం విజేతలను ప్రకటించారు. వైభవ్ (ప్రథమ, రూ.25వేలు), గణేశ్(ద్వితీయ, రూ.15వేలు) మహేశ్ (తృతీయ, రూ.10వేలు బహుమతులకు ఎంపికై నట్లు వెల్లడించారు. వీరికి త్వరలో హైదరాబాద్ వేదికగా నగదు బహుమతి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంవీఐలు శ్రీనివాస్, రవీందర్, డిప్యూటీఆర్ఎం శ్రీహర్ష, రామయ్య, సీఐ రాజశేఖర్, ఎంఎఫ్ శ్రీకర్, ఎస్ఎం పోశెట్టి, రిజర్వేషన్ ఇన్చార్జి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY